సూర్య

www.suryaa.com

17వ వసంతంలోకి

గ్రేటర్ హైదరాబాద్

గురువారం 23 నవంబర్ 2023 : పేజీలు 16


## ఆలోచించి ఓటెయ్యండి..

# అభివృద్ధికి పట్టం కట్టండి



- విశ్వసనీయతకు మారుపేరు బీఆర్ఎస్
- అభివృద్ధి సంక్షేమ పథకాలు రథసారథి సీఎం కేసీఆర్
- అందరం అన్నదమ్ముల వలె ప్రశాంత జీవనం గడుపుతున్నాం..
- అన్ని ప్రాంతాల వాళ్ళు తెలంగాణ బిడ్డలే:
- రెండుసార్లు ఆశీర్వదించారు మూడోసారి పట్టం కట్టండి
- మూసాపేట్ ప్రజా ఆశీర్వాద ర్యాలీలో కూకట్ పల్లి బిఆర్ఎస్ అభ్యర్థి మాధవరం కృష్ణారావు

వివరాలు 2లో

# కాంగ్రెస్‌తోనే అభివృద్ధి



- ప్రతి కాంగ్రెస్ కార్యకర్త అభ్యర్థిగా భావించాలి
- ఇంటింటికి తిరిగి సమస్యలు తెలుసుకుని అభ్యర్థిగా నా తరపున మీరే హామీ ఇవ్వండి
- కాంగ్రెస్ కార్యకర్తలు ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తా
- ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మధు యాష్కి గౌడ్

దిల్ సుఖ్ నగర్, మేజర్ న్యూస్ : ప్రతి కాంగ్రెస్ కార్యకర్త తనకు తానే ఒక అభ్యర్థిగా భావించి, ఇంటింటికి తిరిగి వాళ్ళ సమస్యలు తెలుసుకొని పార్టీ అభ్యర్థిగా నా తరవున మీరు వాళ్లకు మాట ఇవ్వాలని ఎల్బీనగర్ కాంగ్రెస్ అభ్యర్థి మధు యాష్కి సూచించారు. మీరు ఇచ్చిన ప్రతి మాట నెరవేరుస్తానని ఆయన తెలిపారు . ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పా టుచేసిన డివిజన్ల బూతు శిక్షణ సమావేశానికి మధు యాష్కి ముఖ్య అతిథిగా హాజరై బూతు నాయకులకు బూత్ సభ్యులకు దిశా నిర్దేశం చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ హామీలను డోర్ టు డోర్ కార్యక్రమం లో భాగంగా ప్రతి ఇంటికి చేరవేయాలని కోరారు. నీతి నిజాయితీ గల నాయకుడిగా తప్పకుండా

మిగతా 2లో

## బిజెపిని గెలిపిస్తే

# మరింత అభివృద్ధి

**బీజేపీ అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్**



జీడిమెట్ల మేజర్ న్యూస్: బిజెపిని గెలిపిస్తే మరింత అభివృద్ధి చేసి చూపిస్తామని, దేశంలో కుటుంబ పాలన లేకుండా చేయాలని, కాంగ్రెస్ పార్టీ మోసపూరిత వాగ్దానాలు చేస్తూ ప్రజలను మభ్యపెడుతుందని, ఇలాంటి పార్టీలను అడ్రస్సు లేకుండా చేయాలని బీజేపీ అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్ పేర్కొన్నారు. బుధవారం దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని

మిగతా 2లో

## రాష్ట్రంలో కేసీఆర్‌తోనే

# అభివృద్ధి సాధ్యం

- కాంగ్రెస్‌కు అధికారం ఇస్తే తెలంగాణ అంధకారమే
- మోడీ పెంచిన ధరలు తగ్గిస్తాం
- గాంధీని గెలిపిస్తే శేరిలింగంపల్లి మరింత అభివృద్ధి : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్
- శేరిలింగంపల్లి తారనగర్ నుండి మియాపూర్ ఆల్విన్ క్రాస్ వరకు కేటీఆర్ రోడ్ షో



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : గత తొమ్మిదన్నర సంవత్సరంలో హైదరాబాద్ ఎంతో అభివృాఏద్ధి చేసుకున్నామని, సూపర్ స్టార్ రజనికాంత్ వచ్చి ఇక్కడి అభివృాఎద్ధిని చూసి న్యూ యార్క్ లో ఉన్నానా అని అన్నారని మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు. రజినీకాంత్ కి ఇక్కడి అభివృాఎద్ధి కనబడ్డది.. కానీ ప్రతిపక్ష నాయకులకు కనిపించడం లేదని ఆయన మండ పడ్డారు. గత తొమ్మిదిన్నరేళ్లుగా కులం పేరుతొ కుంపట్లు లేవని, మతం పేరుతో

మిగతా 2లో

# ఆలోచించి ఓటెయ్యండి.. అభివృద్ధికి పట్టం కట్టండి

కూకట్ పల్లి మేజర్ న్యూస్ : పోరాడి సాధించుకున్న తెలంగాణ దశాబ్ద కాలంలోనే సీఎం కేసీఆర్ పాలనలో ప్రతి పల్లె అభివృఎద్ధి చెంది దేశానికే ఆదర్శంగా నిలిచిం దని, ప్రతిపక్షాల మాయమాటలు నమ్మి మోసపోతే.. మరోసారి గోస పడక తప్పదని కూకట్ పల్లి నియోజకవర్గం టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాధవరం కృాఎష్ణారావు అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాధవరం కృాఎష్ణారావు, మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్ తో మూసాపేట్ లోని బుధవారం ప్రజా ఆశీర్వాద ర్యాలీలో పాల్గొన్నారు. మూసాపేట్ ఇందిరా గాంధీ విగ్రహం నుండి మొదలైన ర్యాలీ జనతా నగర్, యాదవ బస్తీ, గూడ్ షెడ్ రోడ్ భరత్ నగర్, అవంతి నగర్ తోట బబ్బుగూడ, ప్రాంతాల మీదుగా సాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన ఈ పదేళ్ల కాలంలో హైదరాబాద్ మహానగరాన్ని శాంతిభద్రతలకు మారుపేరుగా మార్చిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ దేనని అన్నారు. గత పాలనలో ఎక్కడ ఏ విధ్వంసకర చర్య జరుగుతుందో అర్థం కాని పరిస్థితి నుంచి నేడు పటిష్ట శాంతిభద్రతలకు ఎక్కడా విఘాతం కలగకుండా కులాలు, మతాలు మధ్య విద్వేషాలు రేగకుండా అందరం సమానం అనే భావన హైదరాబాద్ మహానగరంలో ఏర్పరిచారని అని అన్నారు. అభివృఎద్ధి సంక్షేమ పథకాలకు రథసారథి కేసీఆర్ అని అన్నారు. రెండుసార్లు ఆశీర్వదించారు... మూడోసారి పట్టం కట్టాలని ప్రజలను కోరారు. అలాగే ప్రజలకు కావలసిన మంచినీరు, విద్యుత్, రోడ్లు వంటి మౌలిక సదుపాయాలకు ఎక్కడ ఇబ్బంది లేకుండా నిరంతరం ప్రజాప్రతినిధులు అధికారులు అందుబాటులో ఉండి ఏ లోటు



లేకుండా చూసుకుంటున్నామని తెలిపారు. మూసాపేట్ లో ఎక్కువగా ఉండే శ్రీకాకుళం , ఒరిస్సా ప్రాంత ప్రజలు నేడు తెలంగాణ రాష్ట్రం అందిస్తున్న సంక్షేమ పథకాలు తో సుఖసంతోషాలతో ఉంటున్నారని అన్నారు. రాబోయే రోజుల్లో ఇదే పరిస్థితి కొనసాగాలంటే తిరిగి మళ్ళీ ముఖ్యమంత్రిగా కేసీఆర్ నీ కారు గుర్తుపై ఓటు వేసి తనను అఖండ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# కాంగ్రెస్‌తోనే అభివృద్ధి



**మొదటి పేజి తరువాయి :**

ప్రజల కోసం పనిచేస్తానని హయత్ నగర్‌లోని పుట్టాను హయత్ నగర్ లోనే ఉండబోతున్నానని ఈ గడ్డను విడిచి పెట్టే ప్రసక్తే లేదని భరోసా ఇచ్చారు. ఈ స్థాయి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కష్టార్జితం... మిమ్మల్ని కంటికి రెప్పలా కాపాడుకునే బాధ్యత నాది అన్నారు. రేపు మీ అన్నగా ఎమ్మెల్యేగా గెలిస్తే రాష్ట్రంలో ఏర్పాటు చేయ కాంగ్రెస్ ప్రభుత్వం లో కీలక బాధ్యత వస్తుంది దానికి కూడా కారణం మీరే అవుతారని తెలిపారు. ఎవరి కుట్రలకు బెదిరింపులకు భయపడనవసరం లేదు కుట్రలు కుతంత్రాలు నాకు రావు కానీ నా వైపు ధర్మం ఉంది ఈ ధర్మ యుద్ధంలో గెలుపు కాంగ్రెస్దే అన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ నియోజకవర్గ ఇంచార్జి జక్కిడి ప్రభాకర్ రెడ్డి, కార్పోరేటర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి, టీపీసీసీ కో కన్వీనర్ వజీర్ ప్రకాష్ గౌడ్, సీపీఐ నాయకులు శేఖర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు, కంటెస్టడ్ కార్పొరేటర్లు, సీనియర్ నాయకులు యోగేశ్వర్ రెడ్డి, మహిళా నాయకులు షాలిని తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో కేసీఆర్‌తోనే అభివృద్ధి సాధ్యం



**మొదటి పేజి తరువాయి :**మంటలు లేవన్నారు. బుధవారం శేరిలింగంపల్లి నియోజకవర్గం తారానగర్ తుల్జాభవానీ దేవాలయం వద్ద నిర్వహించిన రోడ్ షో లో శేరిలింగంపల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అరికెపూడి గాంధీకి మద్దతుగా ఎంపీ డా.రంజిత్ రెడ్డి,కార్పొరేటర్లతో కలిసి మంత్రి కేటీఆర్ రోడ్ షోలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ అభివృఎద్ధి మా కులం.. సంక్షేమం మా మతం అనే విధంగా ముందుకు వెళ్తున్నామని అన్నారు. రాబోయే రోజుల్లో ఆసరా ఫించన్లు 5వేలు ఇవ్వబోతున్నము. సౌభాగ్యాలక్ష్మి కింద మహిళలకు మూడు వేల అందిస్తాం. మోడీ జన్ దన్ ఖాతా తెరవమని చెప్పి ఒక్కరికి ఒక్క రూపాయి ఇవ్వలేదన్నారు. మోడీ హయాంలో రూ.400 ఉన్న సిలిండర్ రూ.1200 అయిందన్నారు. మోడీ పెంచిన సిలిండర్ ధర ను తగ్గిస్తామని, తిరిగి రూ. 400 లకె సిలిండర్ అందిస్తామని తెలిపారు.డిసెంబర్ 3 తర్వాత తెల్లరేషన్ కార్డు ఉన్నవాళ్లకు సన్నబియ్యం అందిస్తామని . వచ్చే జనవరిలో కొత్త పెన్షన్లు, కొత్త కార్డులు ఇస్తామని హామీనిచ్చారు. ఆసరా పింఛన్లు పెంచుతున్నామని తెలిపారు. తెల్ల రేషన్ కార్డులు ఉన్న ప్రతి కుటుంబానికి దొడ్డు బియ్యం బదులు సన్న బియ్యం జనవరి నుంచి ఇస్తామని ప్రకటించారు.ఆరోగ్య శ్రీ ని రూ. 5 లక్షల నుంచి రూ. 15 లక్షలు పెంచుతున్నాం. తెల్ల రేషన్ కార్డు ఉన్న కుటుంబ పెద్దకు రూ. 5లక్షల బీమా ఇవ్వబోతున్నామని మంత్రి కేటీఆర్ ప్రకటించారు. తెల్లరేషన్ కార్డు ఉన్నవాళ్లకు బీమా ఇస్తామని చెప్పారు.ఇవన్నీ జరగాలంటే కేసీఆర్ పాలనలోనే సాధ్యమవుతుందన్నారు. మెట్రో 70 కిలోమీటర్ల మేర పూర్తి చేసుకున్నామని, శేరిలింగంపల్లిలో 250 కిలోమీటర్ల మేర పూర్తి చేస్తామన్నారు. 20 వేల కోట్ల రూపాయలతో ప్రాజెక్టు చేపట్టి డ్రైనేజ్ సిస్టం అభివృఎద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రపంచంలోని పెద్ద పెద్ద కంపెనీలు అన్ని శేరిలింగంపల్లి లోనే ఉన్నాయన్న కేటీఆర్..తెలంగాణ ప్రజలను కాంగ్రెస్ సాధ్యం కాని హామీలతో.. 6 గ్యారంటీలతో మోసం చేస్తోందని మంత్రి కేటీఆర్ విమర్శించారు. కాంగ్రెస్ లో ఆర్నెళ్లకో ముఖ్యమంత్రి ఉంటారని, వాళ్లకు కుర్చీల కొట్లాట తప్ప అభివృఎద్ధి పట్టదని విమర్శించారు. గాంధీని మరోసారి గెలిపించుకుంటే ఇక్కడ అభివృఎద్ధి మరింత జరుగుతుందన్నారు.ఈ రోడ్ షో లో భారీగా బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు,మహిళలు పాల్గొన్నారు.

# బిజెపిని గెలిపిస్తే మరింత అభివృద్ధి

**మొదటి పేజి తరువాయి :** దుండిగల్, గాగిలాపూర్, నాగులూరులలో కుత్బుల్లాపూర్ బీజేపీ అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్ ఎన్నికల ప్రచారం చేపట్టారు. బీజేపీ ప్రచారానికి పెద్ద ఎత్తున ప్రజలు విచ్చేసి, కూన శ్రీశైలం గౌడ్ కు మద్దతుగా నిలిచారు. ఈ సందర్భంగా బిజెపి అభ్యర్థి శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ పేదలకు ఇండ్లు, రేషన్ కార్డులు పెన్షన్లు ఇండ్ల పట్టాలు ఇప్పించే బాధ్యత తనదని తెలిపారు. ఈనెల 30 తేదీన జరిగే ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుకు ఓటేసి తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు డాక్టర్ మల్లారెడ్డి, స్థానిక బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

# కాదేవి ఇండస్ట్రీస్ చైర్మన్ కన్నుమూత



కాప్రా, మేజర్‌న్యూస్ : కుషాయిగూడ పారిశ్రామిక వాడలో వేలాది కుటుంబాలకు ఉపాధి కల్పించిన కాదేవి ఇండస్ట్రీస్ చైర్మన్ ఎం.బి.ఎస్ పురుషోత్తం(92) మంగళవారం రాత్ర స్వర్గస్థులయ్యారు. ఆయన ఎం.వి.ఎస్.ఆర్ ఇంజనీరింగ్ కాలేజీ బోర్డు సభ్యుడు కూడా. పార్థివ దేహాన్ని సందర్శించి, కుటుంబ సభ్యులను పరామర్శించడానికి విక్రమ్ పురి, కార్ఖానాలోని నివాసానికి పలువురు చేరుకొని సంతాపం వ్యక్తం చేశారు. ఆయనకు కుమారుడు ఎం.ఎస్.ప్రభాకర్, కూతురు సుబ్బలక్ష్మి సంతానం. బుధవారం మధ్యాహ్నం బన్సీలాల్ పేట్ లోని శ్మశాన వాటికలో ఆయన అంత్యక్రియలు జరిగాయి.

## కంటోన్మెంట్ నియోజకవర్గంలోని

# 5వ వార్డులో బీఆర్ఎస్ జోరు



సికింద్రాబాద్ మేజర్ న్యూస్; బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి లాస్యనందితకు మద్దతుగా ఇతర పార్టీల నుంచి గులాబీపార్టీలోకి చేరికలు వెల్లువెత్తుతున్నాయి. తాజాగా 5వ వార్డుకు బీజేపీ నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున గులాబీజెండాకు జైకొట్టారు. లాస్యనందిత సమక్షంలో భారీగా బీఆర్ఎస్ లో చేరారు. లాస్యనందిత వెన్నంటి ఉంటామని ప్రతినబూనారు. బీజేపీతో కంటోన్మెంట్ ప్రజలకు ఒరిగేమీ లేదని.. గులాబీజెండాతోనే నియోజకవర్గ అభివ్రుద్ధి సాధ్యమని నేతలు స్పష్టం చేశారు. మంత్రి కేటీఆర్ పిలుపుమేరకు ఆడబిడ్డగా అండగా ఉంటామని, లాస్యనందితను భారీ మెజార్టీతో గెలిపించుకుంటామన్నారు. ఈ సందర్భంగా లాస్యనందిత వాళ్లందరికీ గులాబీకండువా కప్పి, సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సతీష్ గుప్తా, ఐదోవార్డు ముదిరాజ్ సంఘం అధ్యక్షులు సోమప్ప ముదిరాజ్, సాయి సతీశ్, మల్లికార్జున్, బీమేశ్, అరుణ్, రవికుమార్, మహేందర్ తదితరులుపాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా కృషి

## ఎమ్మెల్యే వివేకానంద



దుండిగల్ మేజర్ న్యూస్ : ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా కృాఎషి చేస్తున్నానని ఎమ్మెల్యే కేపీ వివేకానంద పేర్కొన్నారు. బుధవారం బరంపేట్ ఇందిరమ్మ కాలనీలో నిర్వహించిన రోడ్ షోలో ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు, కేపీ వివేకానందలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంద్రమ్మ కాలనీ సమస్యలు చర్చించడం జరిగింది. ముఖ్యంగా రోడ్డు డివైడర్ స్మశాన వాటిక ప్రాథమిక పాఠశాల, మార్కెట్ యార్డ్, బస్తీ దావఖాన గురించి చర్చించడం జరిగింది. వీలైనంత త్వరగా పరిష్కరిస్తారని ఎమ్మెల్యే వివేకానంద హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ శంబిపూర్ కృాఎష్ణ, 19వ వనిత బుచ్చిరెడ్డి, 16వార్డ్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, 20వార్డ్ మురళి యాదవ్, 17వ విష్ణువర్ధన్ రెడ్డి, మరియ సీనియర్ నాయకులు సురేందర్ రెడ్డి, కాలనీ నాయకులు కార్యకర్తలు కాలనీవాసులు పాల్గొన్నారు.



వెంగళరావునగర్ డివిజన్ లక్ష్మీనగర్‌లో ఎన్నికల ప్రచారం సందర్భంగా బీజేపీ అభ్యర్థి లంకల దీపక్‌రెడ్డికి హారతి పట్టి స్వాగతం పలుకుతున్న స్థానిక మహి ళలు, కార్యక్రమంలో పార్టీ నాయకులు కిలారి మనోహర్, నందికాశి విజయ్‌కుమార్ తదితరులు. **వెంగళరావునగర్, మేజర్‌న్యూస్**

# ప్రజా సేవ చేయడానికి వచ్చే బండారి లక్ష్మారెడ్డిని గెలిపించండి : రాగిడి



ఉప్పల్ మేజర్ న్యూస్ :రాజకీయాల్లోకి అనేకమంది వివిధ వివిధ కారణాలతో వస్తుంటారు కానీ ప్రజాసేవ చేయాలి అని ఏకైక లక్ష్యంతో వచ్చిన నాయకుడు బండారి లక్ష్మారెడ్డి అలాంటి నాయకుడిని మనం భారీ మెజార్టీతో గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు రాగిడి లక్ష్మారెడ్డి తెలిపారు. బుధవారం నాడు ఉప్పల్ నియోజకవర్గం లక్ష్మీ నగర్ స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ లో బి ఎల్ ఆర్ కు మద్దతుగా ఎన్నికల ప్రచార నిర్వహించారు, ఈ ప్రచారంలో లక్ష్మీ నగర్ స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ అసోసియేషన్ అధ్యక్షులు అలెగ్జాండర్ బి సురేష్ పాల్గొని తెలంగాణ ప్రభుత్వం స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ కి నిరంతరం 24 గంటలు కరెంటు ఇస్తున్న రాష్ట్రం ఏదైనా ఉంది అని అంటే ఒక్క తెలంగాణ రాష్ట్రమే అని బి ఆర్ ఎస్ ప్రభుత్వం స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ ని ఎంతగానో ప్రోత్సహిస్తుందని వారు తెలియపరుస్తూ, బిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ఓటర్లకు కరపత్రాలను అందజేసి వివరించారు కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో ఉప్పల్ నియోజకవర్గం బి ఆర్ ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి ని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలోలక్ష్మీ నగర్ స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ అసోసియేషన్ సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### కాథలిక్ హెల్త్ అసోసియేషన్ ఆఫ్ ఇండియ. (చాయ్) నిబద్ధత వెలకట్టలేనిది: మాజీ ఐఏఎస్ జగదీశ్వర్

# బుద్ధి మాంద్యత దివ్యాంగుల కొరకు నవదర్శన్ ప్రాజెక్ట్ ఆవిష్కరణ

ఎల్ బి నగర్, మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్రంలో మేధో వైకల్యం ఉన్న పిల్లలకు సాధికారత కల్పించడం కోసం కాథలిక్ హెల్త్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ( చాయ్) వారికి నిబద్ధతతో చేస్తున్న సేవలు వెలకట్ట లేనివని మాజీ ఐఏఎస్ అధికారి జగదీశ్వర్ అన్నారు. వి- గార్డ్ సహకారంతో చాయ్ ఆధ్వర్యంలోనవధరషన్ అనే కొత్త ప్రాజెక్ట్ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ఈ ప్రాజెక్ట్ ద్వారా 10 ప్రత్యేక పాఠశాలల నుండి వచ్చే మూడు సంవత్సరాలలో 1000 మంది మేధో వైకల్యం ఉన్న పిల్లలు ప్రయోజనం పొందుతారని తెలిపారు . ఈ ప్రాజెక్ట్ యొక్క అంతిమ లక్ష్యం ప్రత్యేక విద్య, చికిత్స , వృాఎత్తి నైపుణ్యాల మద్దతు ద్వారా పిల్లలను శక్తివంతం చేయడం, పిల్లలు వారి కుటుంబాలు వారి జీవితాల్లో అభివృాఎద్ధిని తీసుకురావడానికి సహాయపడుతుంది అని అన్నారు. వి గార్డ్ మాథ్యూ అబ్రహం మాట్లాడుతూతెలంగాణలో మేధో వైకల్యం ఉన్న పిల్లలకు సాధికారత కల్పించడానికి నిబద్ధత, మేధో వైకల్యం ఉన్న పిల్లల జీవితాల్లో సానుకూల మార్పు , చేరికను పెంపొందించడానికి అంకితభావాన్ని ప్రతిబింబిస్తుంది అని



తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ డైరెక్టర్, డిపార్ట్మెంట్ మహిళా అభివృాఎద్ధి , శిశు సంక్షేమం మోతి, శ్రీకుమార్, ఆంటోనీ సెబాస్టియన్, బాబు ఆరావల్, ,ప్రదీష్ , చాయ్ ప్రోగ్రాం మేనేజర్ విశాల్ గుప్తా, రాజు ,సోమశేఖర్, వెంకట్రావు ,దీప్తి తదితరులు పాల్గొన్నారు.

### కమలం గుర్తుకు ఓటేద్దాం-సామ రంగారెడ్డిని గెలిపిద్దాం : చంపాపేట్ కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డి



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్: ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట్ డివిజన్ పరిధిలో షికారా ఎన్క్లేవ్, పటేల్ నగర్, రాఘవేంద్ర నగర్ కాలనీ, సాయి రామ్ నగర్ కాలనీ, మారుతీ నగర్ కాలనీ, అంజి రెడ్డి నగర్ కాలనీ, ప్రాంతంలో బిజెపి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బిజెపి చంపాపేట్ డివిజన్ కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డి. గడప గడపకు కమలం గుర్తు పై ఓటు వేసి బిజెపి అభ్యర్థి సామ రంగారెడ్డి ని ఎమ్మెల్యే గా గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల నుంచి అపూర్వ స్పందన లభిస్తున్నదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తూ పాదయాత్రలో బిజెపి కి మద్దతుగా కమలం పువ్వు గుర్తుకే ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి చంపాపేట్ డివిజన్ అధ్యక్షుడు పో రెడ్డి రవీందర్ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు సద్ది సందీప్ రెడ్డి, లింగాల దశరథ్ గౌడ్, గూడూరు అవినాష్ రెడ్డి, పాశం శ్రీశైలం, కృపాకర్ రెడ్డి, చెల్లా శ్రీనివాసరెడ్డి, ప్రభాకర్ రెడ్డి, భూపాల్ రెడ్డి, శ్రీకాంత్, చీర గణేష్, శ్రీధర్ గౌడ్, మరియు వివిధ కాలనీ సంక్షేమం సంఘం సభ్యుల తదితరులు పాల్గొన్నారు.

# యాదాద్రి దేవాలయంలోని మూలవిరాట్ పురాతన విగ్రహం ఏమైంది?

అంబర్‌పేట, మేజర్‌న్యూస్ః యాదగిరిగుట్టలోని శ్రీలక్ష్మీనర్సింహస్వామి దేవాలయం పునర్ నిర్మాణం మొత్తం ప్రక్రియపై హైకోర్టు సిట్టింగ్ న్యాయమూర్తితో సమగ్ర విచారణ జరిపించాలని హిందూ ఏక్తా ఆందోళన్ పార్టీ అధ్యక్షులు హరక్ బహదూర్ ఛత్రి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. హైదరాబాద్, బషీర్ బాగ్, దేశోద్ధారక భవన్ లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో హరక్ బహదూర్ ఛత్రి మాట్లాడుతూ శ్రీలక్ష్మీ నర్సింహస్వామి పురాతన విగ్రహం ప్రస్తుతం దేవాలయంలో లేదని, అసలు శ్రీలక్ష్మీనర్సింహస్వామి పురాతన విగ్రహం ఏమైందని, ఎక్కడ ఉందని ప్రశ్నించారు. దాదాపు నాలుగు వేల సంవత్సరాల కింద యాదగిరిగుట్టపై భూమికి 3 అడుగుల లోతులో స్వయంభూగా వెలసిన గర్భగుడిలోని శ్రీలక్ష్మీనర్సింహస్వామి విగ్రహానికి స్థానభ్రంశం కలిగించాల్సిన అవసరం ఏమిటని, దేవాలయాన్ని 12 ఫీట్ల లోతుకు తవ్వకాలు జరపాల్సిన అవసరమేమిటని, ఇందుకు కారణం ఏమిటి, తవ్వకాల్లో ఎలాంటి పురాతన వస్తువులు, లేదా భాండాగారం ఏమైనా బయటపడిందా, తవ్వకాలలో దొరికిన వస్తువులను పురావస్తు శాఖ ఇప్పటివరకు



ఎందుకు బహిర్గతం చేయలేదని ఆయన నిలదీశారు. తవ్వకాలలో అత్యంత పురాతన నిధి నిక్షేపాల భాండాగారం దొరికిందని, వాటిని అన్యాక్రాంతం చేశారని పలు అనుమానాలు ఉన్నాయన్నారు. శ్రీలక్ష్మీ నర్సింహస్వామి పురాతన విగ్రహం అదృాశ్యంపై నిజనిర్ధారణ కమిటీని ఏర్పాటు చేశామని, ఈ కమిటీ దేవాలయాన్ని సందర్శించి త్వరలోనే నివేదికను ఇస్తుందని ఆయన తెలిపారు. ఈ నిజనిర్ధారణ కమిటీలో శ్రీలక్ష్మీనర్సింహస్వామి భక్త సమితి అధ్యక్షులుగా ఎన్. ప్రభాకర్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా హెచ్.సి. ఉపాధ్యాయ, ప్రతాప్ సింగ్ బిజిలి, ప్రధాన కార్యదర్శిగా కృష్ణంరాజు, కార్యదర్శిగా కమలాకర్, కోశాధికారిగా కె. మహేశ్వర రావు ఉంటారని ఆయన తెలిపారు.

# కాంగ్రెస్ సునామీలో బిఆర్ఎస్ అడ్రస్ గల్లంతు

### కేఎల్ఆర్ సతీమణి విజయలక్ష్మి, హర్షలత



ఎల్ బి నగర్, మేజర్ న్యూస్: కాంగ్రెస్ పార్టీ సునామీలో బిఆర్ఎస్ గల్లంతవుతుందని మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కిచెన్నగారి లక్ష్మారెడ్డి సతీమణి విజయలక్ష్మి , ఆర్కే పురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షురాలు తమలపాకుల హర్షలత అన్నారు. బుధవారం ఆర్కేపురంలో ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి లక్ష్మారెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గం మరింత అభివృాఎద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు.. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృాఎద్ధి చేసి తీరుతామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీ హామీలతో మహిళకు ఎంతో మేలు చేకూరుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీకి నాయకులు సోనీ, స్వర్ణ, శిరీష చౌదరి, బాలమణి, నిర్మల రెడ్డి, విజయ, ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికులకు భరోసా ఇచ్చిన ఎంపీఆర్



ఉప్పల్ మేజర్ న్యూస్ :ఉప్పల్ నియోజకవర్గంలో ప్రతి డివిజన్ లో పని చేస్తున్న మున్సిపల్ కార్మికులు, శానిటేషన్ కార్మికులు నాకు వ్యక్తిగతంగా తెలుసు. మరీ ముఖ్యంగా రామంతపూర్, ఉప్పల్, హబ్సిగూడ కార్మికులు మీ కష్టాలు కూడా తెలుసు అని ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పరమేశ్వర్ రెడ్డి అన్నారు. రాబోయేది మన ప్రభుత్వమే. మీరంతా అధైర్యపడవద్దు, మీకు అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుంది. నేను అండగా ఉంటా. ఈ ఎన్నికల్లో మీరంతా కాంగ్రెస్ పార్టీకి మద్ధతు ఇవ్వాలని కోరి, వారికి భరోసా ఇవ్వటం జరిగింది. కార్మికులకు బడుగు బలహీన వర్గాలకు కాంగ్రెస్ పార్టీతోనే న్యాయం జరుగుతుందని తెలిపారు, నవంబర్ 30 జరిగే ఎన్నికల్లో తమ అందరూ తమ అమూల్యమైన ఓటును హస్తం గుర్తుపై వేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని వారిని అభ్యర్థించారు.




స్పందన ఆర్ట్స్ ఆధ్వర్యంలో తెలంగాణ జానపదుల మణిహారం తెలంగాణ ఆర్ట్స్ఫార్మ్స్ సంబరాలు రవీం ద్రభారతిలో జరిగా యి.డా.మామిడి హరిక్రిష్ణ, కేవీరమణారావు భారత్ వరల్డ్ రికార్డ్స్ అధినేత, బాలక్రిష్ణగురుస్వామి, ఊర్వశిపాటిల్, బి.చక్రపాణి, పి.వినయ్, రాఘవాచార్యులు అతిథులుగా హాజరయ్యారు. డా. నామినిరవికుమార్, డా.శ్రీకాంత్‌గౌడ్,రాందాస్‌లు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ జానపద రూపాల కళాకారులను ఈ సందర్భంగా సత్కరించారు. –ముషీరాబాద్, మేజర్‌న్యూస్



కవాడిగూడ డివిజన్ ఎంఆం పీఎస్ అధ్యక్షుడు బుర్ర జగదీశ్ ఆధ్వర్యంలో బీజేపీ అభ్యర్థి పూసరాజు మద్దతు గా ఇంటింటి ప్రచారం చేసారు కరపత్రాలు పంచారు. బీజేపీ గెలుపుకు ప్రజలు ఓటు వేయాలని కోరారు. కుమార్, వినోద్, కిరణ్, జానకిరాణి ప్రచారంలో పాల్గొన్నారు. –ముషీరాబాద్,మేజర్‌న్యూస్

# హామీలు అమలు చేయని బీఆర్ఎస్‌ను ఓడించండి...

-కాంగ్రెస్ పార్టీ మాయ మాటలు నమ్మి మోసపోవద్దు.. -జనసేన పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్





కూకట్ పల్లి మేజర్ న్యూస్ : గత రెండు ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయని బీఆర్ఎస్ ను ఓడించాలని కూకట్ పల్లి నియోజకవర్గం బిజెపి బలపరిచిన జనసేన పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం కూకట్ పల్లి డివిజన్ కూకట్ పల్లి విలేజ్ రామాలయంలో బిజెపి బలపరిచిన జనసేన పార్టీ ఉమ్మడి అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించి పాదయాత్రను ప్రారంభించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బిజెపి, జనసేన ఉమ్మడి అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ నాయకత్వాన్ని బలపరుస్తూ జనసేన పార్టీ గుర్తు గాజు గ్లాసు గుర్తును ప్రజల్లోకి తీసుకెళ్తూ బిజెపి, జనసేన పార్టీ సిద్ధాంతాలను ప్రజలకు వివరిస్తూ ఎన్నికల ప్రచారం చేశారు. శేషాద్రి నగర్, కూకట్ పల్లి విలేజ్, వెంకటరావు నగర్, సంగీత్ నగర్, దయార్ గూడ, వరకు పాదయాత్ర కొనసాగించారు.ఆనంతరం ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ మాట్లాడుతూ కూకట్ పల్లి నియోజకవర్గంలో ఈ 10 సంవత్సరాలలో ఎక్కడ చూసినా భూ కబ్జాలు తప్ప అభివృాఎద్ధి జరగలేదని ఆరోపించారు. ఈ ఎమ్మెల్యే భూ ఆక్రమణలకు గురించి కూకట్ పల్లి నియోజకవర్గ ప్రజలకు ప్రతి ఒక్కరికి తెలుసని చెప్పారు. పేదవారికి ఇల్లు ఇవ్వకుండా, తన సొంత వర్గానికి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరు చేశారని ఆరోపించారు. కూకట్ పల్లి వాసులకు నేను ఒకటే చెబుతున్న ఇలాంటి అవినీతి ఎమ్మెల్యే మనకుంటే రానున్న రోజుల్లో సామాన్యుడు జీవించే పరిస్థితి ఇక్కడ ఉండదని చెప్పారు. నిత్యం ప్రజాజీవితంలో ఉండే వ్యక్తిని మీ అందరి మనిషిని, మీ వాడిని ఈసారి మీరందరూ కలిసి ఒక్క అవకాశం కల్పించాలని కోరారు. గాజు గ్లాసు గుర్తును ప్రజల్లోకి విస్తృాఎతంగా తీసుకెళ్లాలని కార్యకర్తలకు సూచించారు. ఈనెల 30 ఎన్నికల్లో గాజు గ్లాసు గుర్తుపై ఓటు వేసి తనను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా (అర్బన్) అధ్యక్షులు పన్నాల హరీష్ రెడ్డి, శ్రీకర్ రావు, మాధవరం కాంతారావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎన్.సూర్యప్రకాష్ రావు, ఎ.సూర్య రావు, వడ్డేపల్లి రాజేశ్వరరావు,మాధవరం కాంతారావు, కాంటెస్టెడ్ కార్పొరేటర్ పవన్, సాయి, ధర్మారావు, జిల్లా కార్యవర్గ సభ్యులు, డివిజన్ అధ్యక్షులు, డివిజన్ నాయకులు, మహిళా నాయకులు, మాజీ కార్పొరేటర్లు, జనసేన నాయకులు, డివిజన్ నాయకులు, వీరమహిళలు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌కు ఓటేస్తే మోసపోయినట్టే..

-టిడిపి రాష్ట్ర కోఆర్డినేటర్ వెంకట్ రావు

-కాంగ్రెస్ అభ్యర్థి జగదీశ్వర్ గౌడ్ మద్దతుగా టిడిపి నాయకుల ప్రచారం



కూకట్ పల్లి మేజర్ న్యూస్, అధికార బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేస్తే ప్రజలు మోసపోయినట్టేనని టిటిడిపి రాష్ట్ర కోఆర్డినేటర్ వెంకట్ రావు అన్నారు. బుధవారం శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జగదీశ్వర్ గౌడ్ మద్దతుగా వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని మాధవరం కాలనీ బి బ్లాక్ , వెంకటేశ్వర నగర్ కాలనీలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఆయన ఎన్నికల ప్రచారం చేశారు. కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో 1200మంది ప్రాణత్యాగాల కారణంగా చలించిన సోనియా గాంధీ తెలంగాణ ఇచ్చిందని, తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి ప్రజలు ఓటు వేయకుండా బీఆర్ఎస్ కు ఓటు వేసి తప్పు చేశారన్నారు. ప్రజలు మరోసారి మోసపోయేందుకు సిద్ధంగా లేరన్నారు. రాబోయే శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఓటు వేసి పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యేలా చూడాలని ఆయన ఓటర్లను కోరారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే కేవలం మాటలకే పరిమితమయ్యారని, ఆయన నియోజకవర్గ అభివృాఎద్ధి చేసింది శూన్యమన్నారు. ఈ కార్యక్రమంలో టిటిడిపి చేవెళ్ల పార్లమెంట్ కోఆర్డినేటర్ ఎన్ఎస్ రాజు, శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏకాంత్ గౌడ్, విద్యా కల్పన గౌడ్ , వివేకానంద నగర్ డివిజన్ టిడిపి ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు, టిడిపి ఉపాధ్యక్షులు రాము, శ్రీనివాస్ రెడ్డి , టిడిపి , కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పతి కోసం సతి ప్రచారం

గడప గడపకి బొట్టు కార్యక్రమంలో పాల్గొన్న హరిత దీపక్ రెడ్డి



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: హిందూ సంప్రదాయానికి ప్రతీక బొట్టు, మహిళా కి బొట్టు పెడితే చాలు ఎంతో ఆనందం తో పులకరిస్తారు. మహిళలకు బొట్టు పెట్టె కార్యక్రమం అనేక సందర్భాలలో ఉన్నప్పటికీ గత కొంత కాలంగా రాజకీయ ప్రచార వేదికల్లో కూడా అలవాటైంది. ఎక్కడ ఉన్నా సంప్రదాన్ని గౌరవించాల్సిందేనని భావించి సంప్రదానికి పెద్దపీటవేస్తూ గడప గడప కి బొట్టు కార్యక్రమం లో హరిత దీపక్ రెడ్డి పాల్గొంటూ మరింత ఉత్సాహాన్ని, సందడిని తీసుకు వస్తున్నారు. జూబ్లీహిల్స్ బీజేపీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి కి మద్దతుగా ఆయన సతీమణి హరిత దీపక్ రెడ్డి గడప గడప కి వెళ్లి మహిళలకు బొట్టు పెట్టి పతికి ఓటు వెయ్యాలని సతి కోరుతున్నారు. హరిత దీపక్ రెడ్డి ప్రతి రోజు ఒక్కొక్క ఏరియా కి వెళ్తూ పతి కోసం ప్రచారం చేస్తున్నారు. మధుర నగర్, వెంగళ్ రావు నగర్ డివిజన్లో ఇంటింటికీ బొట్టు కార్యక్రమంలో హరిత లంకాల, బీజేపీ జిల్లా కార్యదర్శి సుప్రియా గౌడ్, వరలక్ష్మి, ఆనంద దుర్గ, బూత్ అధ్యక్షురాలు రజని, శ్రీదేవి, గీత తదితరులు పాల్గొన్నారు.

## ఆదరించండి అభివృద్ధి చేసి చూపిస్తా : ప్రభాకర్



ఉప్పల్ మేజర్ న్యూస్ : నాకు వేరే వ్యాపకాలు లేవు. వ్యాపారులు లేవు. ప్రజల కోసమే నేనున్నది. మీకు సేవ చేయడం కోసమే రాజకీయాలు చేస్తున్నది. ప్రజల సేవే నాకు ప్రధానం. ఉప్పల్ నియోజకవర్గ అభివృాఎద్ధే లక్ష్యం. అని ఉప్పల్ బిజెపి అభ్యర్థి ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ అన్నారు. ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని ఏ ఎస్ రావు నగర్ డివిజన్లో ప్రభాకర్ ప్రచారం సాగించారు. అందులో భాగంగా మార్కండేయ నగర్లోని సంక్షేమ సంఘం, మార్కండేయ భవన్ లో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ సారు కారు, ఇక రారు అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు చేసింది ఏమీ లేదన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో నెట్టారని దుయ్యబట్టారు. నేను ఎమ్మెల్యే గా ఉన్న హయాంలో ప్రజలకు చేసిన అభివృాఎద్ధి కనిపిస్తోందన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్, బిఆర్ఎస్, అభ్యర్థులు ఎన్నికలు వచ్చినప్పుడు మాత్రమే కనిపిస్తున్నారన్నారు. వాళ్లకు ప్రజల పట్ల ,ప్రజా సంక్షేమం పట్ల, చిత్తశుద్ధి లేదని, తనను అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే అభివృాఎద్ధి పరుగులు పెడుతుందని అన్నారు.

## కంటోన్మెంట్లో మరోసారి గులాబీ జెండా రెపరెపలాడడం ఖాయం - నివేదిత ధీమా



సికింద్రాబాద్ మేజర్ న్యూస్; కంటోన్మెంట్ లో కాలనీలన్నీ గులాబీ మయం అయ్యాయి. ఏ కాలనీలో చూసినాగులాబీజెండానే కనిపిస్తోంది. ఈ మేరకు కంటోన్మెంట్ పరిధిలోని సౌజన్యకాలనీలో బీఆర్ఎస్ నేతలు ప్రచారం చేశారు. కంటోన్మెంట్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి లాస్యనందిత తరవునపార్టీ నాయకురాలు నివేదిత క్యాంపెయిన్ చేశారు. ఇంటింటికీ తిరిగి ఓట్లను అభ్యర్థించారు. దివంగత ఎమ్మెల్యే సాయన్న చేసిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. సాయన్న చొరవతోకంటోన్మెంట్ లో అనేక సమస్యలు పరిష్కారమయ్యాయని గుర్తుచేశారు. అందుకే క్యాంపెయిన్ లో ఎక్కడికెళ్లినా జనం ఘనస్వాగతం పలుకుతున్నారని... సంపూర్ణ మద్దతు పలుకుతున్నారనినివేదిత తెలిపారు. ఎవరెన్ని కుట్రలు చేసినా ప్రజలంతా తమ వైపే ఉన్నారని... కంటోన్మెంట్ లోమరోసారి గులాబీజెండా రెపరెపలాడడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ ప్రచారంలో సీనియర్ నాయకులు నర్సింహ ముదిరాజ్, పలువురు కాలనీ పెద్దలు తదితరులుపాల్గొన్నారు.

# ప్రతిపక్షాలకు భంగపాటే.. సంక్షేమంలో తెలంగాణ నెంబర్ వన్.. ఎండి ఇబ్రహీం

## ఎమ్మెల్యేగా గాంధీ హ్యాట్రిక్ విజయం పక్కా



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతిపక్షాలకు మూడోసారి భంగపాటేనని శేరిలింగంపల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ మైనార్టీ సీనియర్ నాయకులు ఎండి ఇబ్రహీం అన్నారు. బుధవారం కూకట్ పల్లి డివిజన్లో పలు కాలనీలో శేరిలింగంపల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థి అరెకపూడి గాంధీ గెలిపించాలని ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా అనేక సంక్షేమ పథకాలు, అభివృాఎద్ధి పనులు తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ చేసి చూపించారన్నారు. మూడోసారి కూడా రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రతి కుటుంబానికి 5లక్షల బీమా ఆసరా పెన్షన్, రైతుబంధు, ఆరోగ్యశ్రీ పెంపుతో పాటు రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేయనున్నట్లు ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలకు మోసగించే ప్రయత్నం చేస్తున్నారని, వారి మాటలు నమ్మి మోసపోతే గోసపడతామన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం నీ ఎమ్మెల్యే గాంధీ వేల కోట్ల రూపాయలతో అభివృాఎద్ధి చేశారని అన్నారు. నవంబర్ 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు ఆలోచించి ఎమ్మెల్యే గాంధీకి ఓటు వేసి అభివృాఎద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు.

## అంగన్వాడీ పాఠశాలలో ఫ్యాన్లు అందజేసిన స్థానికులు



ఎల్బీనగర్,మేజర్ న్యూస్:ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎల్బీనగర్ నియోజకవర్గం చంపపేట్ డివిజన్ కర్మన్ఘాట్ గ్రామంలో ప్రచారం నిర్వహించిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు గ్యరాల శ్రీకాంత్ గౌడ్ ఇందులో భాగంగా అంగన్వాడి స్కూల్లో కనీస సౌకర్యాలు లేవని తెలుసుకుని ఫ్యాన్లు తదితర వస్తువులు స్కూల్ కి విరాళంగా గ్యారల శ్రీకాంత్ గౌడ్ గారు ఇవ్వడం జరిగింది శ్రీకాంత్ గౌడ్ గారు మాట్లాడుతూ ఈ నెలలో 30వ తారీఖున కాంగ్రెస్ పార్టీ గుర్తుపై ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ ఎల్బీనగర్ నియోజకవర్గం అభ్యర్థి మధు యాష్కిగౌడ్ గారిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ఇట్టి ప్రచారంలో మూల విజయ్ గౌడ్ శ్రీకాంత్ గౌడ్ పాండు తదితరులు పాల్గొన్నారు.

# జనసేన అభ్యర్థికి స్వతంత్ర అభ్యర్థి మద్దతు




కె.పీ.హెచ్.బీ కాలనీ, మేజర్ న్యూస్: భారతీయ జనతా పార్టీ బలపరిచిన జనసేన అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ కు కూకట్ పల్లి నియోజకవర్గంలో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న బాశెట్టి నర్సింగరావు మద్దతు పలికారు. బుధవారం జనసేన అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ స్వతంత్ర అభ్యర్థి బాసెట్టి నర్సింగరావు సంయుక్తంగా విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. భారతీయ జనతా పార్టీ బీసీ ముఖ్యమంత్రిగా ప్రకటించినందుకు బిజెపి బలపరిచిన జనసేన అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ ను గెలిపించాలని నిర్ణయం తీసుకున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా బాసెట్టి నరసింగరావు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ బీసీ ముఖ్యమంత్రిగా ప్రకటించినందుకు పార్టీ అధిష్టానానికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. తాము తెలంగాణ ఉద్యమంలో పని చేశామని బీసీ వాదాన్ని బలంగా వినిపించడంలో భాగంగా తెలంగాణ బిసి వికాస సమితి ప్రారంభించామని తెలిపారు. బీసీ అభ్యర్థులుగా ఎక్కువ మందికి భారతీయ జనతా పార్టీ ప్రకటించినందుకు పార్టీ అధిష్టానానికి సైతం ధన్యవాదాలు తెలిపారు. తాను జనసేన అభ్యర్థి గెలిపించేందుకు నిరంతరం ప్రచారం చేసి గెలిపిస్తానని స్పష్టం చేశారు. జనసేన అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న బాశెట్టి నరసింగ రావు తన గెలువు కాకుండా జనసేన అభ్యర్థిగా మద్దతు ఇస్తున్నందుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. బీసీల మద్దతుతో రాబోయే ఎన్నికల్లో తాను భారీ మెజారిటీతో గెలుపొందడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గం బిజెపి కన్వీనర్ శ్రీకర రావు, బిజెపి నాయకులు వై పద్మయ్య, సాయినాథ్ రెడ్డి, తుల్జా గణేష్, జనసేన నాయకులు కొల్లా శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఏ ప్రాంత వాసులైనా హైదరాబాద్ నగరంలో ఉంటే వారంతా తెలంగాణ వారే

### కమ్మ సంఘం ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ



దుండిగల్ మేజర్ న్యూస్ : హైదరాబాదులో ఉన్న వారంతా తెలంగాణ వారేనని, అందరం కలిసికట్టుగా ఉండి, తెలంగాణను కలిసి అభివృద్ధి చేసుకుందామని ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే కేపీ వివేకానందలు పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం బాచుపల్లి లోని సప్తగిరి ఫంక్షన్ హాల్ నందు కమ్మ సంఘం ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ, కుత్బుల్లాపూర్ ఎన్నికల ఇంచార్జ్ శంభీపూర్ రాజుగారు, బిఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే కేపీ వివేకానంద హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గడచిన తొమ్మిదేళ్ల కాలంలో హైదరాబాద్ నగరాన్ని అభివృద్ధి చేస్తూ కుల, మత, ప్రాంతాలకతీతంగా సంక్షేమాన్ని అందిస్తున్న నాయకుడు సీఎం కేసీఆర్ అని అన్నారు. కుల, మత, ప్రాంతాలకతీతంగా అభివృద్ధి చెందుతున్న తెలంగాణ రాష్ట్రంలో కొందరు చిల్లర నాయకులు విద్వేషాలు, విభేదాలు సృష్టిస్తూ పగటివేషగాళ్ళల ఎన్నికలప్పుడు వచ్చి ఎన్నికల తర్వాత మళ్లీ కనిపించని నాయకుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న తెలంగాణ రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో ముచ్చటగా మూడవసారి మూడవ నెంబర్ పై ఓటు వేసి భారీ మెజార్టీతో అఖండ విజయం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు, మాజీ సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, మహిళా నాయకురాలు, కమ్మ కుల బాంధవులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ప్రజల మనిషి భారీ మెజార్టీతో గెలిపించుకుంటాం

### బిఆర్ఎస్ పార్టీ విద్యార్థి నాయకులు దుర్గారాజు

కూకట్ పల్లి మేజర్ న్యూస్, పని చేసే వ్యక్తి కి ఓటేసి గెలిపించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాధవరం కృష్ణారావు ని భారీ మెజార్టీతో గెలిపించుకుందామని బాలాజీ నగర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ విద్యార్థి నాయకులు దుర్గారాజ్ అన్నారు. బుధవారం రానున్న ఎన్నికల్లో భాగంగా టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాధవరం కృష్ణారావు మద్దతుగా ఇంటింటికి తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పనిచేసే ప్రభుత్వానికి.. అందుబాటులో ఉండే నాయకుడికి ఓటు వేయాలని ప్రజలను దుర్గరాజు విజ్ఞప్తి చేశారు. బిఆర్ఎస్ మేనిఫెస్టో ప్రజలకు 16 అంశాలతో కూడిన మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. ఓటు వేసే విషయంలో ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని ప్రజలను కోరారు. అందుబాటులో ఉండే నాయకుడికి నిత్యం ప్రజల మధ్య ఉండే నాయకుడు ఓటు వేయాలని అని అన్నారు. ఈనెల 30 జరగనున్న ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే మాధవ కృష్ణారావును గెలిపించుకుంటే నియోజకవర్గం మరింత అభివృద్ధి జరుగుతుందని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



# పూసరాజు గెలుపుకు కలిసి వచ్చిన నేతలు



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : ముషీరాబాద్ నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి పూసరాజు గెలుపుకు నియోజకవర్గంలోని అన్ని డివిజన్లలోని నేతలు కలసి ముందుకు వచ్చారు. ముషీరాబాద్‌లోని బీజేపీ క్యాంపు కార్యాలయంలో స్థానిక బీజేపీ కార్పొరేటర్లు , బూత్‌కమిటీ సభ్యులు, డివిజన్స్ బాధ్యులు పాల్గొన్నారు. ముఖ్యఅతిథిగా రాజ్యసభ సభ్యుడు డా.కే.లక్ష్మణ్,బీజేపీ అభ్యర్థి పూసరాజు పాల్గొన్నారు. డా.కే.లక్ష్మణ్ డివిజన్లవారిగా,బూత్‌స్థాయిలోనూ నేతలకు మార్గనిర్దేశం చేసారు. గత సంవత్సరం జరిగిన ఓటింగ్ సరళిని పరిశీలించారు. రూపొందిన ప్రత్యేక యాప్‌ను పరిచయం చేసారు. నేతలకు కర్ణాటక ఎన్నికల్లో బీజేపీ పక్షాన పనిచేసిన సాఫ్ట్‌వేర్ నిపుణులతో క్లాస్ ఇప్పించారు. స్మార్ట్ ఎలక్షన్ కాంపెయిన్‌కు డా.లక్ష్మన్ శ్రీకారం చుట్టారు. తమ మొబైల్స్‌లో ప్రత్యేక యాప్‌ను నేతలు ఇన్‌స్టాల్ చేసుకున్నారు.నేతల పనితీరు కూడా ఈ యాప్ ద్వారా తెలుస్తుందని నిపుణులుపేర్కొన్నారు.బీజేపీఅభ్యర్థి పూసరాజును వచ్చిననేతలు ఆత్మీయంగా సత్కరించారు.కార్పొరేటర్లు పావనీవినయ్‌కుమార్, రచనశ్రీ, కే.రవిచారి,మీడియా ఇన్‌ఛార్జ్ శివ పాల్గొన్నారు. –ముషీరాబాద్‌మేజర్‌న్యూస్

## 45 స్వతంత్ర అభ్యర్థులకే మా మద్దతు

### అఖిల భారత హిందూ మహాసభ



సోమాజిగూడా/మేజర్ న్యూస్: హిందూ ధర్మాన్ని పరిరక్షించడంతోపాటు యావత్ ప్రపంచ సంక్షేమాన్ని కాంక్షిస్తూ ఎన్నికలలో బరిలో నిలిచిన 42 మంది స్వతంత్ర అభ్యర్థులకు తమ పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని అఖిల భారత హిందూ మహాసభ ప్రకటించింది. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు శ్యాం సుందర్ రామ్ మాట్లాడారు. దేశానికి స్వాతంత్రం సిద్ధించి 75 ఏళ్లు పూర్తయిన దేశంలో పేదరికం, ప్రజలు విద్య, వైద్యం కోసం అలమటించడం తీవ్ర ఆవేదన కలిగించే అంశం అన్నారు. దేశంలో పుట్టిన ప్రతి వ్యక్తి సర్వతో ముఖాభివృద్ధికి పాటుపడుతున్న ఒకే ఒక పార్టీ హిందూ మహాసభ అని అన్నారు. హిందువులకు తామే బ్రాండ్ అంబాసిడర్లమని చెప్పుకునే పార్టీలు పట్టుమని పది సీట్లు గెలవలేని దుస్థితి నెలకొందని అన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో ప్రత్యామ్నాయ రాజకీయ శక్తిగా తమ అభ్యర్థులను వారిలో ఉంచేందుకు ప్రయత్నించగా అవకాశం లేకుండా చేశారని అన్నారు. దీంతో 45 మందిని స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలిపి వారి గెలువు కోసం కృషి చేస్తున్నట్లు చెప్పారు. ప్రజాస్వామ్యం నోటు ముందు అవహేళన అవుతున్న సందర్భంలో ఉన్నత సంకల్పంతో బరిలో నిలిచిన తమను గెలిపించాలని మల్కాజ్గిరి నుంచి బరిలో నిలిచిన రవికుమార్ పలాస అభ్యర్థించారు. ప్రధాన కార్యదర్శి రాజగోపాల్ నాయుడు, యోగి అతిధీశ్వర్, వీర ధర్మజ, స్వామీజీ, పెద్దిరాజులు, ఉప్పల్ అభ్యర్థి బలవంత చారి, జనగామ అభ్యర్థి శ్రీనివాసచారి, కవితా రాణి తదితరులు పాల్గొన్నారు.



ఉప్పల్ నియోజకవర్గం బీ ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి బండారు లక్ష్మారెడ్డి గారి గెలువు కొరకు చర్లపల్లి డివిజన్ భరత్ నగర్ లో ఇంటింటి ప్రచారం నిర్వహించిన స్థానిక కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ . ఈ సందర్భంగా బీ ఆర్ ఎస్ పార్టీ మేనిఫెస్టో మరియు కేసీఆర్ గారు చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ కారు గుర్తుపై ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకుడు పండల శివకుమార్, కార్యకర్తలు,మహిళలు,బూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

## జర్నలిస్టులు తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి : చామర్తి

ముషీరాబాద్,మేజర్‌న్యూస్ః జర్నలిస్టులు తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని రిటైర్ట్ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చామర్తి వాణీశ్వరశాస్త్రి అన్నారు. అనారోగ్యంతో కవాడిగూడ రిపోర్టర్ ఎర్రం నరసింగరావు అకాల మృతికి ఆయన సంతాపం తెలిపారు. జర్నలిస్టులు ఉద్యోగబాధ్యతల్లో మునిగి తమ ఆరోగ్యాలను నిర్లక్ష్యం చేయరాదన్నారు. చాలీచాలని వేతనాలతో ఫీల్డ్‌రిపోర్టర్స్ జీవనం సాగిస్తున్నారని,ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు. **–ముషీరాబాద్,మేజర్‌న్యూస్**

## ఎ.ఎస్ రావ్ నగర్ డివిజన్‌లో ఎంపీఆర్ ఎన్నికల ప్రచారం



కాప్రా, మేజర్‌న్యూస్ : ఎ. ఎస్ రావ్ నగర్ డివిజన్ లోని పల్లె పారడైజ్ కాలనీ పార్క్ లో కాలనీ వాసులు కలిసి మద్దతు కోరిన కాంగ్రెస్ పార్టీ ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి పరమేశ్వర్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాలను సమానంగా చూస్తూ, సవతి తల్లి ప్రేమకు గురవుతున్న మన డివిజన్లు అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు సీతారామరెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కారును గెలిపించుకుందాం - నగరాన్ని కాపాడుకుందాం

**● వేల కోట్ల రూపాయలతో అభివృద్ధి ఆదర్శంగా ఎల్బీనగర్ నియోజకవర్గం ● కారు గుర్తుకు ఓటు వేసి సేవ చేసుకునే భాగ్యం కల్పించండి ● ఎల్బీనగర్ భారాస అభ్యర్థి ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి**



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ బీఆర్‌ఎస్ అద్యక్షులు కటికరెడ్డి అరవింద్‌రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం వారి నివాసం వద్ద డివిజన్ పరిధిలోని పలు కాలనీల సంక్షేమ సంఘాల ప్రతినిదుల సమావేశం జరిగింది. సమావేశానికి ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి హాజరయ్యారు. ఈసందర్భంగా కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు మాట్లాడుతూ తమ కాలనీలకు 118 జిఓ తీసుకొచ్చి మా జీవితాల్లో వెలుగులు నింపిన అభివృద్ధి ప్రధాత దేవిరెడ్డికి రుణపడి ఉంటామని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో తామంతా సుధీర్‌రెడ్డిని గెలిపించుకుంటామన్నారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ ల సహకారంతో వేలాది కోట్లతో ఎల్బీనగర్ నందు అభివృద్ది చేపట్టి ఆదర్శంగా తీర్చిదిద్దడం జరుగిందన్నారు. నియోజకవర్గంలోని ప్రధాన కూడళ్లలో నెలకొన్న ట్రాఫిక్ సమస్యల పరిష్కారం కోసం వేలాది కోట్లతో ఫ్లై ఓవర్లు, అండర్ పాస్ రోడ్ల నిర్మాణాలు చేపట్టడం జరిగిందని గుర్తు చేశారు. కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ పథకాల ద్వారా ఎన్నో నిరుపేద కుటుంబాల్లో జరిగిన వివాహాలకు ఆర్థిక సమాయం అందించామని తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో జరుగుతున్న అభివృద్ది పనులను యధావిధిగా కొనసాగించే అవకాశం కల్పించాలని కోరారు. 118 జిఓ వల్లదాదాపు 38 కాలీల వాసుల సమస్య పరిష్కారం కావడం జరిగిందన్నారు. రిజిస్ట్రేషన్ సమస్యలు పరిష్కారం చేస్తానని గత ఎన్నికల్లో హామీ ఇవ్వడం జరిగిందని అందుకోసం అధికార పార్టీలోకి వెళ్లడం జరిగిందని తెలిపారు. కాంగ్రెస్,బిజెపిల నుంచి ఎన్నో ఆరోపణలు విమర్శలు వచ్చినా పట్టించుకోకుండా మూడేళ్లు కష్టపడిన ప్రయత్నం కొలిక్కి రాకపోవడంతో రాజీనామాకు సిద్దపడ్డ సమయంలో బాధిత కాలనీ ప్రతినిధులు వచ్చినాకు అండగా నిలిచారని, నా వెంట ఉంటామని భరోసా ఇవ్వడంతో కసర్తు చేస్తు మచ్చామన్నారు. చివరకు విజయం సాదించడం జరిగిందని తెలిపారు. నియోజకవర్గం ఓలని ప్రధాన సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కారం చేయడం జరగందని ఇంకా కొన్ని సమస్యలు మిగిలి ఉన్నాయని వాటిని కూడా పరిష్కారం చేస్తానని దేవిరెడ్డి హామీ ఇచ్చారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి రోల్ మోడల్ గా తీర్చి దిద్దుతామని తెలిపారు. అందుకోసం అందరి సహాయ సహకారాలు అందించాలని కోరారు. రాబోయే రోజుల్లో చేయబోయే అభివృద్ది పనుల మీద గట్టి ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగిందని తెలిపారు. ఈకార్యక్రమంలో నాయకులు అనిల్‌చౌదరి, సామ బుచ్చిరెడ్డి, ముద్దగౌని సుమన్‌గౌడ్, గంగం శివశంకర్, పోగుల రాంబాబు, కాజా శ్రీనివాస్, జగన్మోహన్‌రావు, నందిరాజు లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మహిపాల్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి

## అమీన్‌పూర్ 8వ వార్డ్ కౌన్సిలర్ సింగీతం నవనీత జగదీశ్వర్ ఇంటింటి ప్రచారం







చందానగర్,మేజర్ న్యూస్ : బీఆర్‌ఎస్ పార్టీ ఎంఎల్ఏ అభ్యర్థి గూడెం మహిపాల్ రెడ్డి ప్రజలకు చేసిన అభివృాఎద్ధి సంక్షేమ పథకాలు ఆయనని గెలిపిస్తాయని అమీన్పూర్ మున్సిపల్ 8 వ వార్డ్ కౌన్సిలర్ సింగీతం నవనీత జగదీశ్వర్ అన్నారు.బుధవారం అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని నారాయణరెడ్డి కాలనీలో గ్రీన్ అండ్ బన్యన్ డేగ శిల్ప అపార్ట్మెంట్, శ్రీనివాస నగర్ కాలనీలో లక్ష్మీదుర్గ అపార్ట్మెంట్ లలో పార్టీ శ్రేణులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి గూడెం మహిపాల్రెడ్డిని మరోసారి ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు.గత పది సంవత్సరాలలో అమీన్పూర్ మున్సిపాలిటీ లో చేపట్టిన అభివృాఎద్ధి కార్యక్రమాలను వారు గడపగడపకు వివరించారు.ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ శ్రేణులు జగన్ రావు,థామస్ రెడ్డి,రవి,కాలనీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వారాసిగూడాలో అధికారుల అండతోనే పరిమితులను మించి నిర్మాణాలు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: ఎక్కడ చూసినా ఎన్నికల హడావిడి అధికారు లంతా ఎన్నికల ఏర్పాట్లలో హడావిడిగా ఉన్నారు. ఇదే అదునుగా చూసుకొని బౌద్ధనగర్ డివిజన్ లో ఎక్కడ చూసినా అక్రమ కట్టడాలు పరిమితులను మించి నిర్మాణాలు నిర్మిస్తున్నారు. దానికి తోడు గల్లీ చోటామోటా లీడర్లు ను అడ్డం పెట్టుకొని ఇష్టానుసారంగా అక్రమ నిర్మాణాలకు నిర్మిస్తూ జేబులు నింపుకుంటూ ప్రభుత్వ ఖజానాకు గండికొడుతున్నారు. అధికా రులు మాత్రం చూసీచూడనట్టుగా వ్యవహ రిస్తున్నారు. ఈ నిర్మాణంపై నెల కిందనే స్థానికులకు ఫిర్యాదు చేసారు. నిర్మాణదారులు మాత్రం అధికారుల అండతోనే నిర్మిస్తున్నారని స్థానికులు చెప్పడం గమనార్హం. ఇప్పటికైనా ఉన్నతాధికారులు వెంటనే స్పందించి తగుచర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు

## ఆరు గ్యారెంటీలతో అధికారంలోకి : కొలన్ హన్మంత్ రెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : ఆరు గ్యారంటి పథకాలతోనే తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని కొలన్ హన్మంత్ రెడ్డి ధీమ వ్యక్తం చేశారు. బుధవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఎన్నికల ప్రచారంలో భాగంగా 130 డివిజన్ వెంకటేశ్వర నగర్ వద్ద పెద్ద ఎత్తున బైక్ ర్యాలీతో రోడ్ షోను కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొలన్ హన్మంత్ రెడ్డి ప్రారంభించారు. ఇంద్రసింగ్ నగర్, వాణి నగర్, మహేంద్ర నగర్, సుదర్శన్ రెడ్డి నగర్, కేఎంజీ కాలనీ, ప్రతాప్ ఎస్టేట్స్ మాణిక్య నగర్ మీదుగా మార్గ మద్యంలో ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు కదులుతూ ద్వారకా నగర్, డి నగర్, గణేష్ నగర్, కల్పన సొసైటీ మీదగా చెరుకుపల్లి కాలనీ నుండి అంబేద్కర్ నగర్ చౌరస్తా, శ్రీనివాస నగర్ మార్కెట్ రోడ్ గుండా సంజీవయ్య నగర్ మీదుగా బాలిరెడ్డి నగర్ చౌరస్తా నుండి పద్మ నగర్ దగ్గర ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారెంటీల గురించి ప్రజలకు వివరించాలని, వచ్చే కాంగ్రెస్ ప్రభుత్వంలో మీ సమస్యలు అన్నిటిని తాను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఎన్టీఆర్ నగర్ మీదుగా పాపయ్య యాదవ్ నగర్, రాంరెడ్డి నగర్ తర్వాత సూర్య నగర్ వద్ద రోడ్ షో ముగిసింది. ఈ కార్యక్రమంలో యువ నాయకులు కేపీ విశాల్ గౌడ్, ఐఎన్టియుసి నాయకులు చింతల నాగరాజు, ఆనంద్ రావు, 131 డివిజన్ ఎస్సీ సెల్ అధ్యక్షులు బింగి లక్ష్మి నారాయణ, 131 డివిజన్ అధ్యక్షులు, మాజీ వార్డు సభ్యులు జాకీర్, డివిజన్ సీనియర్ నాయకులు జెస్సీ పాల్, మైనార్టీ నాయకులు నబీల్ త, హఫీజ్ భాయ్, ఖయ్యూమ్, అజీజ్, అన్వర్, భాస్కర్ రెడ్డి, ప్రదీప్ కుమార్, ఈశ్వర్, మహిళా కాంగ్రెస్ నాయకురాళ్ళు రంగమ్మ, సుజాత, యువజన కాంగ్రెస్ నాయకులు, ఎన్ఎస్యుఐ నాయకులు, ఐఎన్టియుసి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## లంకాల దీపక్ రెడ్డికి మద్దతుగా పురంధేశ్వరి ప్రచారం

**బీజేపికి అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి**



ఎర్రగడ్డ , మేజర్ న్యూస్. యేండ్లుగా కాంగ్రెస్, గత పది సంవత్సరాలుగా బీఆర్ఎస్ పాలన ఎలా ఉందో చూశారు, అవినీతి రహిత పాలన అందిస్తున్న మోదీకి మద్దత్తు పలకుతూ తెలంగాణలో జరగబోతున్న ఎన్నికల్లో జూబ్లీహిల్స్ నియోజకవర్గం బీజేపి పార్టీ నుండి ఎమ్మెల్యే అభ్యర్థిగా భరిలో దిగుతున్న లంకాల దీపక్ రెడ్డికి వక్క అవకాశం ఇవ్వాలని ఏపీ బీజేపి పార్టీ అధ్యక్ష్యురాలు దగ్గుపాటి పురంధేశ్వరి ప్రజలను కోరారు. డివిజన్‌లోని గోకుల్ థియేటర్, శంకర్‌లాల్‌నగర్, సుల్తాన్‌నగర్ తదితర బస్తీలలో బుదవారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో పురంధేశ్వరి లంకాల తీపక్ రెడ్డికి మద్దత్తుగా పాదయాత్ర చేస్తు దేశంలోని ప్రతీ రాష్ట్రం అభివృద్ధి చెందాలని అలాగే ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలన్నదే బీజేపి పార్టీ సంకల్పం, ప్రధాన మంత్రి మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పతకాల ఫలాలు మీ అందరికి చేరేందుకు లంకాల దీపక్ రెడ్డి కృషి చేస్తారు. గత ప్రభుత్వాల పాలన, నేడు దేశానికి మోదీ అందజేస్తున్న ప్రజా పాలనను బేరీజు వేసుకొని బీజేపి పార్టీని భలపరుస్తు కమలం గుర్తుపై ఓటు వేసి లంకాల దీపక్ రెడ్డిని గెలిపించాలని పురంధేశ్వరి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. లంకాల దీపక్ రెడ్డి మాట్లాడుతూ సంవత్సరాలుగా మీలో ఉంటు ఎదురవుతున్న సమస్యల పరిష్కారానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నాను ఆశీర్వధించి కమలం గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా వక్క అవకాశం ఇవ్వాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్ష్యులు గౌతం రావు, కిలారి మనోహర్, డివిజన్ అధ్యక్ష్యులు రాజేష్ , సీనియర్ నాయకులు నాగేష్ , సత్యనారాయణ, జ్యోతి నాయక్, సునిత, గణేష్ , శివ, దుర్గారాజ్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల సమయంలో వస్తుంటారు ...పోతుంటారు

-కూకట్ పల్లి నియోజక వర్గంలో బిజెపికి మరోషాక్ -మేడ్చల్ జిల్లా బిజెపి బివైజేఎం ఉపాధ్యక్షుడు పృథ్వీ రాజీనామా -కేటీఆర్ సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరిన పృథ్వి






కూకట్ పల్లి మేజర్ న్యూస్, ఎన్నికల సమయంలో అందరూ వస్తుంటారు.. పోతుంటారు.. లేనిపోని చెప్తుంటారు.. ప్రజలు ఆలోచన చేయాలని.. ఓటు అంటే మూడోద్దుల మురుపం కాదని.. ఐదేళ్ల భవిష్యత్తు అని కూకట్ పల్లి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాధవరం కృష్ణారావు అన్నారు. బుధవారం మేడ్చల్ బీజేవైఎం ఉపా. ధ్యక్షుడు బిజెపికి రాజీనామా చేసి కూకట్ పల్లి బిఆర్ఎస్ అభ్యర్థి మాధవరం కృాఎష్ణారావు, సతీష్ అరోరా అధ్వర్యంలో మంత్రి కేటీఆర్ సమక్షంలో చేరారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మంత్రి కేటీఆర్ సమక్షంలో బిఆర్ఎస్ చేరిన పృాఎధ్వీ అనుచరులకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం పృాఎథ్వి మాట్లాడుతూ బిజెపి పార్టీలో ఉన్న వారికి పార్టీ టికెట్ ఇవ్వకుండా జనసేన పార్టీకి టికెట్ అమ్ముకుంది అని మండిపడ్డారు. కూకట్ పల్లి స్థానికంగా ఉంటూ మాధవరం కృాఎష్ణారావు అన్ని విధాలుగా కూకట్ పల్లినీ అభివృాఎధి చేస్తున్నారన్నారు. కూకట్ పల్లిలో ఎమ్మెల్యేగా మాధవరం కృాఎష్ణారావును మూడోసారి భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని పృాఎథ్వి తెలిపారు.

# అభివృద్ధిని చూసి బిఆర్ఎస్‌కు ఓటు వేయండి : సబితా ఇంద్రారెడ్డి





ఎల్‌బినగర్, మేజర్ న్యూస్ : రాష్ట్రంలో జరిగిన అభివృాఎద్ధి ని చూసి బిఆర్ఎస్ పార్టీకి ఓటువేయాలని మహేశ్వరం నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థి, విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి కోరారు. ఎన్నికల ప్రచారం లో భాగంగా బుధవారం సరూర్నగర్ డివిజన్ లో ర్యాలీ నిర్వహించారు. డివిజన్ పరిధిలోని హుడా కాంప్లెక్స్, చెరుకు తోట కాలనీ, సరూర్నగర్ మున్సిపల్ ఆఫీస్, చౌడి, సరూర్నగర్ గాంధీ బొమ్మ ల మీదుగా భగత్ సింగ్ నగర్ చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించి అనంతరం భగత్ సింగ్ నగర్ చౌరస్తాలో ప్రజల ఉద్దేశించి సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ తను మంత్రిగా అయిన తర్వాత సరూర్నగర్ డివిజన్లో కోట్లాది రూపాయలతో అభివృాఎద్ధి పనులు చేశానన్నారు. డ్రైనేజీ కాలువల ప్రజలకు ఎక్కడ ఇబ్బంది కలగకుండా ఎస్ఎన్డీపీ స్కీం కింద సరూర్నగర్ లో భగత్ సింగ్ నగర్ లో విజయపురి కాలనీ లో కోట్లాది రూపాయలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ లైనులు చేపట్టానని తెలిపారు. సరూర్నగర్ డివిజన్లో ప్రజల భద్రత కోసం కోటి రూపాయలతో సీసీ కెమెరాలకు మంజూరీ ఇప్పించి నని మరొకసారి కారు గుర్తుకు ఓటువేసి శాసన సభ్యురాలుగా అవకాశం కల్పిస్తే సరూర్నగర్ డివిజన్తో పాటు నియోజకవర్గం అభివృాఎద్ధి చేసి రూపురేఖలు మార్చేస్తానని ప్రకటించారు ఈ కార్యక్రమంలో నాయకులు పారుపల్లి అనితా దయాకర్ రెడ్డి, బోయిని మహేందర్ యాదవ్, బేర బాలకిషన్, దర్పల్లి అశోక్, లోకసాని కొండల్ రెడ్డి, ఇంటూరి అంకిరెడ్డి, మంచినీళ్ల సుదర్శన్ ముదిరాజ్, రాఘవేంద్ర గుప్తా, కొండా గిరి గౌడ్, వుట్టం విజయేందర్, ఆకారం రవీందర్ పెరుమండ్ల దయాకర్ కందుల రాము, బాల్రాజ్ గౌడ్, నాగేష్ గౌడ్ సాలమ్మ నాగమణి భాగ్యమ్మ సరస్వతమ్మ అమరావతి లోడి నరసింహ గౌడ్ రిషి, గౌని శ్రీనివాస్గౌడ్ కడారి యాదయ్య యాదవ్ మొహమ్మద్ జహీర్ మహమ్మద్ సలీం సుధామ, విక్కీ, రాకేష్ లతో పాటు వేలాదిమంది నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అక్బర్‌బాగ్‌ను విద్యా కేంద్రంగా తీర్చిదిద్దుతా



హైదరాబాద్ మేజర్ న్యూస్ : బీజేపీ, బీఆర్ఎస్, ఎంఐఎంలు ఒకటేనని ప్రజలు గుర్తించారు – మలక్‌పేట్ కాంగ్రెస్ అభ్యర్థి, షేక్ అక్బర్అక్బర్బాగ్ డివిజన్ను విద్యా కేంద్రంగా తీర్చిదిద్దే బాధ్యత తాను తీసుకుంటానని, ఈ సారి కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇవ్వాలంటూ మలక్పేట్ కాంగ్రెస్ అభ్యర్థి షేక్ అక్బర్ కోరారు. బుధవారం అక్బర్బాగ్ డివిజన్లోని సూపర్బజార్, ప్రొఫెసర్స్ కాలనీ, అనితా నర్సింగ్ హోం, రామాయలం లైన్, ఆనంద్నగర్ లైన్, డీమార్ట్, అక్బర్ బాగ్ క్రాస్రోడ్డు ప్రాంతాలలో ఆయన పాదయాత్ర నిర్వహిస్తూ, ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ పార్టీని ఓటేసి గెలిపించాలని కోరారు. 15 ఏళ్లు ఎంఐఎం పార్టీకి అవకాశమిచ్చారు, ఈ సారి కాంగ్రెస్ పార్టీని ఆదరిస్తే అభివృాఎద్ధి చేసి చూపిస్తానన్నారు. మలక్పేట్లో ప్రభుత్వ విద్యా సంస్థలున్నాయని, వాటిని అభివృాద్ధి చేయడం, విద్యా సంస్థల్లో కనీస సదుపాయాలు కల్పించలేదని ఆరోపించారు. అక్బర్బాగ్ డివిజన్లో ప్రస్తుతం

## మలక్‌పేట్‌లో ఈ సారి కాంగ్రెస్‌కు అవకాశం ఇవ్వండి



మహిళా కాలేజీలు, స్కూల్స్ ఉన్నాయని, వాటన్నింటిని అత్యాధునీకంగా తీర్చిదిద్ది పేద, మధ్యతరగతి ప్రజలకు ఉన్నత విద్యాను అందించే బాద్యత తీసుకుంటామన్నారు. అక్బర్బాగ్, ఆనంద్నగర్, మలక్పేట్ గంజ్ ముందు వర్షం పడితే వర్షంవునీరు నిలిచిపోతుందని 15 ఏండ్లుగా కనీసం ఈ సమస్యను ఎంఐఎం ఎమ్మెల్యే పరిష్కరించలేదని ఆరోపించారు. మలక్పేట్లో బీజేపీ, బీఆర్ఎస్, ఎంఐఎం పార్టీలు కలిసి పోటీ చేస్తున్నాయని, ఎవరికి ఓటేసినా అది ఎంఐఎంకు లాభం కల్గుతుందని ఈ విషయాన్ని ప్రతి ఒక్కరు గ్రహించాలంటూ ఇంటింటికి తిరుగతూ ఆయన ప్రచారం చేశారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు కూడా ఎంఐఎం కన్నుసన్నల్లోనే ఎంపికవుతారని ఆరోపించారు. మలక్పేట్ అభివృాఎద్ధికి కాంగ్రెస్ పార్టీకి ఈ సారి అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మహేష్కుమార్, గంట కృాఎష్ణ, మదన్బాబు తదితరులు పాల్గొన్నారు...

## కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీలు వందరోజులలో అమలుపరుస్తాం-మధు యాష్కి గౌడ్



కర్మన్ ఘాట్,మేజర్ న్యూస్ : లింగోజిగూడ డివిజన్ కామేశ్వరరావు కాలనీలో కాజా భాయ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముస్లిం మైనార్టీ ల కార్యక్రమానికి ఎల్బీనగర్ కాంగ్రెస్ అభ్యర్థి మధుయాష్కి గౌడ్ హాజరైనారు. ఈ సందర్భంగా మధుయాష్కి గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ అనేది అన్ని మతాలకు ప్రత్యేక నీ , పండగల పేరుతో బట్టలిచ్చి వారి భవిష్యత్తును పట్టించుకోకపోవడం వానికి అలవాటైందని ఆరోపించారు. మీ పిల్లల భవిష్యత్తు చూసి మా సోదరీమణులు చిరునవ్వు చిందించాలి. ప్రభుత్వం మైనారిటి బందు అంటూ మోసం చేస్తున్నాడు. 50వేల జనాభాకి వారు కేటాయించిన ధనం ఎంత మందికి సరిపోతుందనారు. మైనారిటీలకు డిక్లరేషన్ లో పదవ తరగతి పూర్తి చేసుకున్న వారికి 10000, ఇంటర్ కి 15000, డిగ్రీ 25000, పిహెచ్ డి 100000 రూపాయలు. కాంగ్రెస్ పార్టీ ఇస్తుందన్నారు. బిఆర్ఎస్ పార్టీ వాళ్లు షాది ముబారక్ కింద పెళ్లయ్యాక పిల్లలు పుట్టాక కూడా డబ్బులు ఇవ్వట్లేదు, కానీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే 170000 రూపాయలు పెళ్లి జరిగే ముందే ఇస్తాం అని పేర్కొన్నారు. ఇంటి స్థలం 5లక్షలు ఇష్టం సిలిండర్ 500 రూపాయలు 200యూనిట్ల కరెంట్ ఫ్రీ,దవాఖాన కి 10 లక్షల ఆరోగ్య భీమా వంటి ప్రజా రంజక పథకాలను మీ ముందు కాంగ్రెస్ ప్రవేశపెడుతుందని అన్నారు. బి.ఆర్.ఎస్ ఎంఐఎం, వెనకాల నుండి బీజేపీ కి మద్దతు తెలుపుతుందనీ ఆరోపించారు. మెడికల్ కాలేజీలో ముస్లిం మైనారిటీలకు ఎన్ని సీట్లు వస్తున్నాయని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గ ఇంఛార్జ్ జక్కిడి ప్రభాకర్ రెడ్డి ,ప్రచార కమిటీ కో కన్వీనర్ వజీర్ ప్రకాష్ గౌడ్ , లింగోజిగూడ కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్ రెడ్డి, శాలిని తదితరులు పాల్గొన్నారు.

# ఖైరతాబాద్‌లో కాంగ్రెస్ భారీ ప్రచారం



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : ఖైరతాబాద్ నియోజకవర్గంలోని భగత్ సింగ్ కాలనీ, మాగంటి కాలనీ, చత్రపతి శివాజీ నగర్, ఫిలింనగర్ (జూబ్లీహిల్స్ డివిజన్)లో ఖైరతాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పి విజయ రెడ్డి తిరుగుతూ స్థానిక ఓటర్లను కలిసి తనకు ఓటు వేసి ఖైరతాబాద్ నియోజకవర్గం ఎమ్మెల్యేగా గెలిపించాలని, తన తండ్రి పిజెఆర్ గారి లాగా అందరికీ ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవ చేస్తానని సంక్షేమ పథకాలు అమలు అయ్యేలా చూస్తానని తెలియజేశారు కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ ఇస్తామని, 200 యూనిట్ల వరకు కరెంటు ఉచితంగా ఇస్తామని ఎల్లవేళలా మీకు అందుబాటులో ఉండే నాయకులు కావాలా లేక ఎలక్షన్ ల ముందు వచ్చి పోయే నాయకులు కావాలా ఆలోచించాలని, ఎన్నికలు వచ్చాయని ఓట్ల కోసం, మరొకసారి ప్రజలను మోసం చేయడానికి వస్తున్నారని ప్రజలందరూ ఈ విషయాన్ని గమనించి వారికి బుద్ధి చెప్పాలని, పేదలందరికీ కాంగ్రెస్ హాయంలోనే న్యాయం జరిగిందని, విజయ రెడ్డి గుర్తు చేశారు. పార్లమెంటు సభ్యురాలు సోనియా గాంధీ రు తెలంగాణ రాష్ట్ర ప్రజల కోసం విడుదల చేసినటువంటి 6 గ్యారెంటీలను కరపత్రం ద్వారా ప్రజలకు తెలిసేలా వివరించారు. కార్యక్రమంలో ఖైరతాబాద్ నియోజకవర్గంలోని మాజీ కార్పొరేటర్లు , పలు డివిజన్ల అధ్యక్షులు ,యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు, బస్తీ వాసులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



శేరిలింగంపల్లి నియోజకవర్గ వివేకానంద నగర్ డివిజన్ వెంకటేశ్వర నగర్ 33 బ్లాక్, బూత్ 566 లో శేరిలింగంపల్లి బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎం. రవి కుమార్ యాదవ్ గెలిపించాలని ఇంటింటికి తిరిగి కమలం గుర్తుకు ఓటు వేయాలని బిజెపి నాయకులు గోపాల్ రావు ఎన్నికల ప్రచారం చేశారు.

# దేవిరెడ్డికి రిటైర్డ్ ఆర్టీసి ఎంప్లాయిస్ మద్దతు

## కారు గుర్తుకు ఓటేద్దాం - అభివృద్ధి ప్రదాత సుధీర్‌రెడ్డిని గెలిపించుకుంటాం



వనస్థలిపురం,మేజర్ న్యూస్:ఎల్బీనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డికే తమ మద్దతు ఉంటుందని, కాలనీల అభివృద్ధి కోసం ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేసే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డిని గెలిపించుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందని ఆర్టీసి రిటైర్డ్ ఎంప్లాయిస్ నాయకులు కె. కృష్ణ, యాదయ్యలు తెలిపారు. బుధవారం వనస్థలిపురంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో అన్ని విధాలుగా అభివృద్ధి సాధించిందని, ముఖ్యంగా ఆర్టీసి కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించిన బీఆర్ఎస్‌కు తమ మద్దతు ఉంటుందన్నారు. తెలంగాణ ప్రత్యేక సాధన కోసం జరిగిన మలి దశ ఉద్యమంలో ఆర్టీసి కార్మికులది కీలక పాత్ర అన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గంలోని కాలనీలకు అన్ని రకాల మౌళిక సదుపాయాలు కల్పించడంతో పాటు దేశంలోని ఏ ప్రాంతంలో లేని విధంగా దాదాపు నియోజకవర్గంలోని అన్ని. కాలనీలలో కాలనీల వాసుల సౌకర్యార్థం పార్కులు, ఆటస్థలాలు ఏర్పాటు చేసిన దేవిరెడ్డి సుధీర్‌రెడ్డికి మద్దతు పలికి రాబోయే ఎన్నికల్లో గెలిపించుకోవాలని వారు పేర్కొన్నారు. ఆర్టీసి రిటైర్డ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డిని కలిసి వినతి పత్రం సమర్పించామని సానుకూలంగా స్పందించారని వారు తెలిపారు. ఎల్బీనగర్ నియోజకవర్గంలో పలు దీర్ఘ కాలికమైన సమస్యలను సుధీర్‌రెడ్డి పరిష్కరిం చారని అలాంటి నాయకుడుని గెలిపించుకోవడం తమకు ఎంతో అవసరమని భావించి వారికి మద్దతు ప్రకటిస్తున్నట్లు ఈ సందర్భంగా ఆర్టీసి రిటైర్డ్ ఎంప్లాయిస్ నాయకులు కృష్ణ, యాదయ్యలు తెలిపారు. ఆర్టీసి ఉద్యోగులు,రిటైర్డ్ ఉద్యోగులు సమస్యల పరిష్కారం కోసం పని చేసే బీఆర్ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో పలువురు రిటైర్డ్ ఆర్టీసి ఉద్యోగులు పాల్గొన్నారు.

# అరెకపూడి గాంధీని గెలిపించి కేసీఆర్ నాయకత్వాన్ని బలపరచాలి

## కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి

చందానగర్,మేజర్ న్యూస్ : ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వాన్ని బలపరుస్తు ప్రజలు బిఆర్ఎస్ పార్టీకి మద్దతు ఇవ్వడం జరుగుతుందని చందానగర్ డివిజన్ కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి తెలిపారు..చందానగర్ డివిజన్ పరిధిలోని వేముకుంట కాలనీలో చందానగర్ డివిజన్ బిఆర్ఏస్ పార్టీ అధ్యక్షులు రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఏస్ పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, అభిమానులు అనుబంధ సంఘాలతో కలిసి డివిజన్ కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో



అభివృాఎద్ధి చేస్తు దేశంలోనే అగ్రగామిగా తీర్చి దిద్దుతున్నారని అన్నారు. పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు అభివృాఎద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు.. ప్రజలందరు బిఆర్ఏస్ పార్టీకి ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

# బండారి లక్ష్మారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలి

కాప్రా, మేజర్‌న్యూస్ ; ఎన్నికల ప్రచారంలో భాగంగా కారు గుర్తుకు ఓటేసి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించాలని మీర్పేట్ హెచ్ బీ డివిజన్ పరిధిలోని ఇంద్రనగర్ ఫేజ్-1 కాలనీలో గడప గడప ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారవు శ్రీనివాస్ రెడ్డి.లు కోరారు. ప్రచారంలో భాగంగా కాలనీవాసులను చిరునవ్వుతో పలకరిస్తూ, రాష్ట్ర ప్రభుత్వ ప్రజా సంక్షేమ పథకాలను వివరిస్తూ, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి శ్రీ ★బండారి లక్ష్మారెడ్డి గారి కారు గుర్తుకే ఓటు★ వేసి గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టో ప్రత్యేకతను ప్రజలకు వివరిస్తూ రూ.400/- లకే గ్యాస్ సిలిండర్, సౌభాగ్యలక్ష్మి పథకం కింద అర్హులైన మహిళలకు నెలకు 3000, ప్రతి ఇంటికీ రూ.15 లక్షల వరకు ఆరోగ్య భీమా ఇలా ఎన్నో రకాల సంక్షేమ పథకాలు ఉన్నాయని, అభివృాఎద్ధి, సంక్షేమ పథకాలే అభ్యర్థి గెలువుకు వజ్రాయుధాలని అన్నారు. ఉప్పల్ నియోజకవర్గ ప్రజల ఆదరణ, ఆశీర్వాదంతో అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి గారి గెలుపే లక్ష్యంగా ముందుకు వెళ్తామని అన్నారు. కాలనీ అసోసియేషన్ వారు అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి గారికి సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో కాలనీ



నాయకులు దుర్గారెడ్డి, శశిరాజు, జంపాల్ రెడ్డి, నవీన్ గౌడ్, రమేష్, కిషోర్, గణేశ్, సంతోష్, కుమార్, మహేష్, వంశీ, భరత్, సందీప్, కిట్టు మరియు డివిజన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి జనసేన ఉమ్మడి అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్‌కు మద్దతు తెలిపిన బీసీ ఐక్యవేదిక

## ఎమ్మెల్యేగా ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుంటాం.. బీసీ ఐక్యవేదిక సభ్యులు



కూకట్ పల్లి మేజర్ న్యూస్, కూకట్ పల్లి నియోజకవర్గం బిజెపి బలపరిచిన జనసేన పార్టీ ఉమ్మడి అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ కి బీసీ ఐక్యవేదిక తమ పూర్తి మద్దతు ప్రకటించారు. కెపిహెచ్బి కాలనీ 5త్ ఫేస్ జనసేన పార్టీ కార్యాలయం పత్రికా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బీసీ ఐక్యవేదిక కూకట్ పల్లి అధ్యక్షులు కూకట్ పల్లి నియోజకవర్గం స్వతంత్ర అభ్యర్థి బాశెట్టి నరసింగరావు బిజెపి బలపరిచిన జనసేన పార్టీ ఉమ్మడి అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ కు కలిసి వారి సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో యంజాల పద్మయ్య, శ్రీకర్ రావు, నరసింహులు, ఆంజనేయులు,టి. మధుసూదన్ రావు,దూరవురి అశోక్, పండితరావు, నారాయణ,డి. నర్సింగరావు, బీసీ ఐక్యవేదిక సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దల ఆశీర్వచనం తీసుకున్న బీఆర్ఎస్ అభ్యర్థి పద్మారావు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: సీతాఫలమండి టిఆర్‌టి క్వాటర్స్‌లో మంగళవారం రోజున బీఆర్ఎస్ అభ్యర్థి పద్మారావు గౌడ్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక పెద్దల ఆశీర్వచనం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్‌టి కుమార్ పద్మారావు గౌడ్‌ను శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానికులు, నాయకులు పాల్గొన్నారు.

## ఫిర్యాదులను పట్టించుకోని అధికారులు.. ఇష్టానుసారంగా నిర్మాణాలు..



సీతాఫలమండి, మేజర్ న్యూస్: సీతాఫల మండి ఫ్లై ఓవర్ పక్కనే మజిద్ పక్కనే పరిమితులను మించి నిర్మిస్తున్నారని అధికారులకు స్థానికులు ఫిర్యాదు చేస్తే అధికారులు మాత్రం ఎన్నికల హడావిడి ఉన్నదని తప్పుకుంటున్నారు. నిర్మాణం రాత్రికి రాత్రి వెలిసింది కాదు అటు టౌన్ ప్లానింగ్ అధికారుల అండతోనే నిర్మిస్తున్నారు అనడానికి ఈ నిర్మాణం నిదర్శనం ఈ నిర్మాణంపై తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు డిప్యూటీ కమీషనర్ ను కోరుతున్నారు.

# మళ్లీ కారుదే సర్కారు

## ఎమ్మెల్యే కేపీని మరోసారి ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి : ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



నిజాంపేట్ మేజర్ న్యూస్ : బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే బాచుపల్లి శరవేగంగా అభివృాఎద్ధి జరిగిందని, అభివృాఎద్ధిని చూసి ప్రజలు పట్టని కట్టబోతున్నారని, మళ్లీ కారుదే సర్కారు అని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ, కుత్బుల్లాపూర్ ఎన్నికల ఇంచార్జ్ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే కేపీ వివేకానందలు పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం బాచుపల్లిలోని దేవి హోమ్స్ నందు జరిగిన ఎన్నికల ప్రచారంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ, కుత్బుల్లాపూర్ ఎన్నికల ఇంచార్జ్ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే కేపీ వివేకానంద హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తొమ్మిదిన్నరేళ్ల కాలంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాచుపల్లి ప్రాంతాన్ని ఎంతో అభివృాఎద్ధి చేశామన్నారు. ఇప్పటికే ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు ఫ్లైఓవర్ నిర్మాణం పనులు చేపట్టామని, రానున్న రోజుల్లో బాచుపల్లి ప్రాంతాన్ని మరింత అభివృాఎద్ధి చేస్తామన్నారు. అభివృాఎద్ధి - సంక్షేమాన్ని కొనసాగించేందుకు నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీని భారీ మెజారిటీతో గెలిపించి అఖండ మెజారిటీ అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు, మాజీ సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, మహిళా నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

# కాప్రా డివిజన్‌లో గడప గడపకు కాంగ్రెస్



కాప్రా, మేజర్ న్యూస్ : కాప్రా డివిజన్ లోని సాయి బాబా నగర్ కాలనీలో కాంగ్రెస్ ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి పరమేశ్వర్ రెడ్డి గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమం నిర్వహించారు. స్థానిక కాప్రా డివిజన్ కార్పొరేటర్ స్వర్ణరాజు శివమణి గారితో కలిసి ప్రతి ఇంటికి వెళ్తూ ఓటు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పత్తి కుమార్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిజెపిది ఎల్బీనగర్ ప్రజల మ్యానిఫెస్టో

- కబ్జాల బారి నుంచి ప్రభుత్వ భూములు, చెరువుల పరిరక్షణ
- కార్పోరేటర్లతో కలిసి లోకల్ మ్యానిఫెస్టోను విడుదల చేసిన సామ రంగారెడ్డి

వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃప్రభుత్వ సంక్షేమ పథకాలను ఆశ్రిత పక్షపాతం, బంధు ప్రీతి లేకుండా అర్హులైన అందరికి చేరువయ్యేలా చేయడమే బిజెపి లక్ష్యమని ఎల్బీనగర్ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి సామ రంగారెడ్డి అన్నారు. బుధవారం ఎల్బీనగర్‌లోని పార్టీ కార్యాలయంలో నియోజకవర్గంలోని కార్పోరేటర్లతో కలిసి సామ రంగారెడ్డి ఎల్బీనగర్ మ్యానిఫెస్టోను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్‌ఎస్, కాంగ్రెస్ మ్యానిఫెస్టోలు మాయ హామీల కరపత్రాలన్నారు. క్షేత్రస్థాయిలో ప్రజల ఆకాంక్షలకు అద్దం పట్టేది ఒక్క బిజెపి మ్యానిఫెస్టో మాత్రమే అన్నారు. బిజెపి రాష్ట్ర స్థాయి మ్యానిఫెస్టోలో జిహెచ్‌ఎమ్‌సి పరిధిలో వరద, డ్రైనేజీ సమస్యల శాశ్వత పరిష్కారానికి చోటు దక్కడమంటే, వరద డ్రైనేజీ సమస్యలతో సతమతమవుతున్న ఎల్బీనగర్ పట్ల బిజెపికి ఉన్న చిత్తశుద్దిని అర్ధం చేసుకోవచ్చన్నారు. రాష్ట్ర మ్యానిఫెస్టోలోని హామీలతో పాటు ఎల్బీనగర్ పబ్లిక్ మ్యానిఫెస్టోలోని హామీలను కూడా కార్పోరేటర్ల సహకారంతో నెరవేరుస్తామని సామ రంగారెడ్డి హామీ ఇచ్చారు. గతంలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ఇపుడు గెలిపిస్తే నెరువేరుస్తామని ఓట్ల కోసం వచ్చే వారి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సామ సూచించారు. నియోజకవర్గంలోని వివిధ డివిజన్లలో ఉన్న సమస్యలను ఈ మ్యానిఫెస్టోలో చేర్చడం జరిగిందని, బిజెపి కార్పోరేటర్ల సహకారంతో, బిజెపి కార్పోరేటర్ లేని డివిజన్‌లో బిజెపి శ్రేణుల సహకారంతో సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడతామన్నారు. భారతీయ జనతా పార్టీ ప్రజా ప్రతినిధులు ప్రజా సేవ చేయడానికి ప్రథమ ప్రాధాన్యత ఇస్తారని జిహెచ్‌ఎమ్‌సి ఎన్నికల మాదిరిగానే ఈ ఎన్నికల్లో కూడా బిజెపిని గెలిపిస్తే కార్పోరేటర్లతో కలిసి నియోజకవర్గంలోని సమస్యలను పరిష్కరించి అభివృద్ధికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఎలాంటి అవినీతికి తావు లేకుండా అందరికి సమ న్యాయం జరిగేలా చూస్తామన్నారు.



ప్రజా తీర్పును అపహాస్యం చేస్తు గెలిచిన తర్వాత పార్టీ మారిన ఎమ్మెల్యే వల్ల జరిగిన జీవన విధ్వంసం మిగిల్చిన సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తామన్నారు. నియోజకవర్గంలోని అన్ని అసుపత్రులలో సౌకర్యాలు కల్పించి అన్ని వర్గాల ప్రజలకు వైద్య సేవలు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు., విద్యావ్యవస్థను బలోపేతం చేయడం కొరకు జూనియర్ కాలేజీ, డిగ్రీ కాలేజీలను అప్ గ్రేడ్ చేస్తామన్నారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలలో శుద్ధమైన మంచినీటిని అందించడం కొరకు ఆర్‌ఓ ప్లాంట్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో కార్పోరేటర్లు రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి, మొద్దు లచ్చిరెడ్డి, కొప్పుల నర్సింహ్మారెడ్డి, కళ్లెం నర్సింహ్మారెడ్డి, పవన్‌కుమార్, బద్దం ప్రేమ్ మహేశ్వర్‌రెడ్డి, పాటు బిజెపి నాయకులు వనపల్లి శ్రీనివాస్‌రెడ్డి, కొత్త రవీందర్‌గౌడ్, జక్కిడి ప్రబాకర్‌రెడ్డి, తడకమళ్ల విజయ్‌కుమార్, నీళ్ల అంజన్‌కుమార్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్బీనగర్‌లో బిజెపి జెండా ఎగురడం ఖాయం

## బిఎన్‌రెడ్డినగర్ ఎన్నికల ప్రచారంలో కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃతెలంగాణ రాష్ట్రంలోని ప్రజలంతా డబుల్ ఇంజన్ సర్కార్ కోసం ఎదురు చూస్తున్నారని, ప్రజల అండదండలతో రాబోయే ఎన్నికల్లో ఎల్బీనగర్ నియోజకవర్గంలో కాషాయం జెండా ఎగురవేస్తామని బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మొద్దు లచ్చిరెడ్డి ఆధ్వర్యంలో బిజెపి నాయకులు డివిజన్ పరిధిలోని ఎన్జీఓస్‌కాలనీలో ఇంటింటి ప్రచారం నిర్వహించి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి బిజెపిని గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా మొద్దు లచ్చిరెడ్డి మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం అవినీతి రహిత పాలనను అందిస్తుందని, పోరాడి సాదించకున్న తెలంగాణ రాష్ట్రం నియంత పాలనగా మారిందన్నారు. ప్రజాస్వామ్య తెలంగాణ కోసం బిజెపిని గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని ఈసందర్భంగా మొద్దు లచ్చిరెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి డివిజన్ అధ్యక్షులు కొంతం నవకిషోర్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు గుర్రం శ్రీనివాస్‌రెడ్డి, రాజిరెడ్డి, ముడుపు సందీప్‌రెడ్డి, భూపాల్‌రెడ్డి, దామోదర్‌రెడ్డి, రఘురామ్‌నేత, శంకరయ్యగౌడ్, విష్ణువర్ధన్‌రావు, సంతోష్‌రెడ్డి, శరత్, విష్ణువర్ధన్‌రెడ్డి, మహేష్‌గౌడ్, వెంకట్‌రెడ్డి, ఫణి, ఉమాశంకర్, కామేష్, సుధీర్, కిషోర్, వెంకటేష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ అభ్యర్థి రవికుమార్ యాదవ్‌కు ఒకసారి అవకాశమివ్వండి

## కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి





గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి బిజెపి అభ్యర్థి రవికుమార్ యాదవ్ కి ఓటు వేసి ఒకసారి అవకాశం ఇవ్వాలని గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం గచ్చిబౌలి డివిజన్ పరిధలోని టెలికామ్ నగర్,నేతాజీ నగర్ కాలనీలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కమలం గుర్తుకు ఓటు వేసి శేరిలింగంపల్లి రవికుమార్ యాదవ్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిహెచ్ఎంసి ఎన్నికలో తనను ఎలా అయితే మెజారిటీతో ఆశీర్వదించారో. శేరిలింగంపల్లి బిజెపి అభ్యర్థి రవికుమార్ యాదవ్ కి ఓటు వేసి ఒకసారి అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ పరిధి లోనీ రాష్ట్ర, జిల్లా, సీనియర్ నాయకులు,డివిజన్ నాయకులు ,కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు, అభిమానిలు,కాలనీ వాసులు స్థానిక నేతలు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డికు గదని బహుకరించిన మురళీగౌడ్

### గదను ఎత్తిన రేవంత్ రెడ్డి



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అజహరుద్దీన్ కి మద్దతుగా రేవంత్ రెడ్డి రోడ్ షో పురస్కరించుకొని జూబ్లీహిల్స్ కంటెస్టెడ్ ఎంఎల్ఏ జి.మురళి గౌడ్ రేవంత్ రెడ్డి కు గద ని బహుకరించారు. ఈ సందర్భంగా గదని చూపిస్తూ జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అజహరుద్దీన్ ని గెలిపించాలని పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నవీన్ యాదవ్ సారథ్యం లో జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అజహరుద్దీన్ గెలువు కృాషి చేస్తామని మురళి గౌడ్ పేర్కొనడం తో రేవంత్ రెడ్డి మురళీగౌడ్ ని అభినందించినట్టు తెలిసింది.

## చెస్ క్రీడలో ప్రతిభ చాటుతున్న నగర చిన్నారులు



సోమాజిగూడా/మేజర్ న్యూస్: నగరానికి చెందిన సూపర్ ట్విన్స్ చెస్ ఛాంపియన్స్ అమయ అగర్వాల్, ఆనయ్ అగర్వాల్ వరల్డ్ అండర్-8 ఛాంపియన్షిప్లో సత్తాచాటారు. అండర్-8 కేటగిరీలో అమయ బెస్ట్ గర్ల్ ఛాంపియన్ గా, అనయ్ బెస్ట్ బాయ్ ఛాంపియన్ గా నిలిచారు. ఈ ట్విన్స్ సాధించిన విజయాలను బుధవారం సోమాజీగూడ ప్రెస్ క్లబ్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో కోచ్ లు చైతన్య, స్రవంతిలు వెల్లడించారు. ఈ నెలలో ఈజిప్ట్, సెర్బియాలో జరిగిన వరల్డ్ చెస్ ఛాంపియన్షిప్లో తమ రేటింగ్ నీ పెంచుకొని బెస్ట్ చెస్ ఛాంపియన్ గా నిలిచారన్నారు. వరల్డ్ ఛాంపియన్గా నిలవడం చాలా సంతోషంగా ఉందని, ఒక సంవత్సరంలోనే ఇలాంటి విజయాలు నయోదు చేయడం అరుదైన విషయం అన్నారు. వీరిరువురు మరిన్ని ఇంటర్నేషన్ విజయాలు సాధిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కోచ్ సందీప్ నాయుడు, తనాషా అగర్వాల్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు



సనత్‌నగర్ , మేజర్‌న్యూస్: సనత్ నగర్ నియోజకవర్గంలో బీఆర్‌ఎస్‌తోపాటు వివిధ పార్టీల నుంచి కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు జరిగాయి. బీకే కూడా చౌరస్తాలో నిర్వహించిన కార్యక్రమంలో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ సిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ కొమ్మూరి వెంకటేష్ యాదవ్, నాయకులు నందగోపాల్, వెంకటేష్ రెడ్డి, గోపాల కృష్ణ యాదవ్, సతీష్ కుమార్, లక్ష్మి, భాస్కర్ రావులతో పాటు 200 మంది వివిధ పార్టీల నాయకులు డాక్టర్ కోట నీలిమ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా డాక్టర్ కోట నీలిమ మాట్లాడుతూ అవినీతి అహంకార, అవినీతి పూరితమైన ప్రభుత్వంను కూలదోలాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్‌తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని నమ్మి అన్ని పార్టీల నుండి కాంగ్రెస్‌లో భారీగా చేరికలు జరుగుతున్నాయని ప్రకటించారు. కొమ్మూరి వెంకటేష్ యాదవ్ మాట్లాడుతూ సనత్‌నగర్‌లో నీలిమక్కను కచ్చితంగా గెలిపించుకుంటామని ప్రకటించారు.

# ఎమ్మెల్యేగా మాధవరం కృష్ణారావును భారీ మెజార్టీతో గెలిపించాలి

## కార్పొరేటర్ శ్రీనివాసరావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : ఈనెల 30వ తేదీ సార్వత్రిక ఎన్నికల సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాధవరం కృష్ణారావు గెలుపే లక్ష్యంగా కేపిహెచ్బి డివిజన్ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు బుధవారం గోపాల్ నగర్, శిల్ప విశ్వంబరా ఎంక్లేవ్ ,విశ్వంభరా స్పార్కిల్, శ్రీల పార్క్ ప్రైడ్, బుద్ధ వర్టెక్స్ పలు ప్రాంతాల్లో పర్యటించి ఈ పదేళ్ల కాలంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు చేసిన అభివృద్ధి కార్యక్రమాలను వారికి వివరించారు. ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలని ఓటు అనే ఆయుధంతో మన భవిష్యత్తు నిర్ణయించబడి ఉందని అన్నారు. ఈ పదేళ్ల కాలంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కెపిహెచ్బి డివిజన్ ను వేలకోట్ల రూపాయలతో అభివృద్ధి చేశారని ఇప్పుడు ఎక్కడెక్కడ నుంచో వచ్చి కులాలు , మతాలు అంటూ మన మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నం చేస్తున్నారని వారిని ఓటు అనే ఆయుధంతో తిప్పికొట్టాలని పిలువునిచ్చారు.. ప్రజలు అంటే అంత ప్రేమ, అభిమానం ఉన్నవారు ఇంతకాలం ఎక్కడికి వెళ్లిపోయారని కేవలం ఎన్నికల 20 రోజులు ముందు వచ్చి నేను ఏదో చేస్తానన్న ఈ కుల రాజకీయవాదుల్ని తిప్పికొడదామని ఘాటుగా స్పందించారు. అందుకనే అభివృద్ధికి పట్టం కట్టాలని కారు గుర్తుకు ఓటు వేసి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వాన్ని బలపరిచే విధంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు... ఈ కార్యక్రమంలో కృష్ణారెడ్డి , కూకట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ సభ్యులు భవాని తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు.. చేపట్టిన అభివృద్ధితోనే ప్రజలు బీఆర్ఎస్ పార్టీ వైపు మొగ్గు చూపుతున్నారు : మాగంటి గోపీనాథ్

రహ్మత్‌నగర్ , మేజర్ న్యూస్.. గత పది సంవత్సరాలుగా రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ అమలుపుస్తున్న సంక్షేమ పథకాలు, చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల కారణంగా ప్రజలు బీఆర్ఎస్ పార్టీ వైపు మొగ్గు చూపుతున్నారని జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి గోపీనాథ్ స్పష్టం చేశారు. డివిజన్ పరిధిలోని ఓంనగర్‌కు చెందిన యనమాల రాజు, మూర్తి ఆద్వర్యంలో వివిద పార్టీ కార్యకర్తలు 200 మంది మంగళవారం రాత్రి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. మాగంటి గోపీనాథ్, మాజి ఎమ్మెల్యే విష్ణువర్ధన్ రెడ్డి వారికి గులాబి కండువా వేసి పార్టీలోకి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా విష్ణువర్ధన్ రెడ్డి మట్లాడుతూ మీ వెంటే మేముంటామంటు నా క్యాడర్ పార్టీలోకి రావడం హర్షనీయం, మాగంటి గోపీనాథ్ గెలుపులో కృషి చేసిన ప్రతీ నాయకులు, కార్యకర్తలకు సముచిత స్థానం లభిస్తుందని పేర్కొన్నారు. మాగంటి గోపీనాథ్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతీ డివిజన్ అభివృద్ధి చెందడానికి నేను చేసిన కృషి మీ అందరికి తెలుసు, అక్కడఅక్కడ ఉన్న సమస్యల పరిష్కారానికి ప్రతిపాధనలు పంపించడం జరిగింది ముఖ్యంగా రిజర్వాయర్ నిర్మాణం, ఆడపడుచుల వివాహాలకు కలుగుతున్న ఇబ్బందులను తొలగిస్తు కోట్ల రూపాయల ఖర్చుతో ఏసీ ఫంక్షన్ హాల్ నిర్మాణం, యువత తమకు ఉన్న క్రీడా కళను మెరుగుపరుచుకోవడానికి ప్లేగ్రౌండ్ అభివృద్ధికి కృషి చేసాను. చేసిన



అభివృద్ధి అందజేసిన సంక్షేమ పథకాలను గుర్తు చేసుకొని మూడో సారి మీ ముందుకు వస్తున్న నన్ను ఆదరించి కారు గుర్తుపై ఓటు వేసి గెలుపు బాటలో నిలుపాలని మాగంటి గోపీనాథ్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. పార్టీలో చేరిన వారు రాఘవ, గౌరి శంకర్, శ్రీను, ఏడుకొండలు, చందర్ రావు, రాంబాబు, నాగరాజు, అంజయ్య యాదవ్, పండు, హారిక, వాణి, కృష్ణ వేణి, కొండమ్మ , పార్టీ నేతలు నజీర్, లియాకత్ అలీ, కొండపురం నాగరాజు, రవిశంకర్, సురేందర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## జియాగూడలో పలు బస్తీల్లో ఏన్నికల ప్రచారం నిర్వహించిన -బి.జె.పి. ఎమ్మెల్యే అభ్యర్థి టి. అమర్‌సింగ్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః జియాగూడ డివిజన్‌లో నెలకున్న సమస్యలను పరిష్కరించే బాధ్యత తనదేనని, ఒకసారి కమలం పువ్వు గుర్తుకు ఓటువేసి తనను గెలిపించేందుకు ఒకసారి అవకాశం కల్పించాలంటూ బి.జె.పి. కార్వాన్ ఏమ్మెల్యే అభ్యర్థి టి. అమర్‌సింగ్ స్థానిక ఓటర్లను అభ్యర్థించారు. రాష్ట్రంలో వచ్చేది డబుల్ ఇంజన్ సర్కార్ వస్తోందని,బి.సి.కి చెందిన వ్యక్తే కాబోయే తెలంగాణ సి.ఎం.అని ఆయన చెప్పారు. మజ్లీస్ పార్టీవల్ల ఒరిగేది ఏమిలేదని, బి.జె.పి. పార్టీకి ఒకసారి అవకాశం కల్పిస్తే,తప్పకుండా స్థానిక సమస్యలను పరిష్కరిస్తామన్నారు. కార్వాన్ నియోజకవర్గాన్ని ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు తనకు ఒకసారి అవకాశం కల్పించాలన్నారు. దేశాభివృద్ధికి భారత ప్రధాని నరేంద్ర మోడి అహర్నిశలు పాటుపడుతున్నారని,ఆయన హాయంలోనే దేశం ఎంతో ప్రగతిపథంలోకి పయనిస్తుందని, నరేంద్ర మోడి పాలననుచూసి,ఓటర్లు బి.జె.పి. పార్టీకి ఓటువేసి తనను గెలిపించాలన్నారు.

# కబ్జాకు గురవుతున్న కస్టోడియన్ ల్యాండ్



కాప్రా రెవెన్యూ పరిధిలోని సర్వేనెంబర్141,151, 153 లలో సుమారు 20 ఎకరాల స్థలాన్ని కొందరు వ్యక్తులు ఆక్రమణకు యత్నిస్తున్నారు. గత రెండు రోజులుగా రాత్రింబవళ్లు జెసిబి లతో పనులు చేస్తూ స్థలాన్ని చదును చేస్తూ ఫెన్సింగ్ ను ఏర్పాటు చేస్తున్నారు.సుమారు 70 ఎకరాల కస్టోడియం స్థలం కోర్టు పరిధిలో ఉంది.కబ్జాకు గురవుతున్న కస్టోడియం స్థలం విలువ సుమారు 200 కోట్ల రూపాయల విలువ ఉంటుందని,అసెంబ్లీ ఎన్నికలవేళ రెవెన్యూ అధికార యంత్రాంగం తలమునకలై ఉండడంతో కబ్జాదారులు ఇది అదునుగా భావిస్తూ రేయింబవళ్లు పనులు చేస్తున్నారు. కాప్రాలోని సర్వేనెంబర్141 లో 14 ఎకరాల 20 గుంటల కస్టోడియం స్థలాన్ని ఇతరులు అక్టోబర్ 16న చదును చేస్తుండగా కాప్రా తాసిల్దార్





ఎండి మతిన్ ఆదేశాల మేరకు రెవెన్యూ ఇన్స్పెక్టర్ జవహర్ నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.కాగా గత రెండు రోజులుగా సర్వే నెంబర్లు141,151,153 లలో గల సుమారు మరో 20 ఎకరాల స్థలాన్ని కబ్జా చేసేందుకు కొందరు వ్యక్తులు గత రెండు రోజులుగా పనులు చేస్తున్నారు.కబ్జాకు గురవుతున్న కస్టోడియన్ ల్యాండ్ ను కాపాడాలని స్థానికులు కోరుతున్నారు.

# మాగంటి గోపీనాథ్‌కు ఘన స్వాగతం

## బీఆర్ఎస్ పార్టీతోనే మేముంటామంటు ప్రజలు మద్దత్తు



రహ్మత్‌నగర్ , మేజర్ న్యూస్.. మీ నాయకునిగా ఎల్లప్పుడు అందుబాటులో ఉంటు , మీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న... ఆశీర్వధించండి అని మాగంటి గోపీనాథ్ ఓటర్లుకు విజ్ఞప్తి చేశారు. ప్రచారంలో భాగంగా డివిజన్ పరిధిలోని ఆశయ్యనగర్, బీజేఆర్‌నగర్, ఓంనగర్, ఎన్ఎస్బీనగర్, వినాయక్‌నగర్ నవీన్‌నగర్ బస్తీలలో బుదవరాం మాగంటి గోపీనాథ్ పాదయాత్ర చేసి బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన, చేపట్టబోతున్న అభివృద్ధి, ప్రవేశపెట్టనున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి కారు గుర్తుపై ఓటు వేసి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్న నన్ను అత్యంత మెజార్టీతో గెలిపించాలని మాగంటి గోపీనాథ్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. స్థానిక ప్రజలు మాగంటి గోపీనాథ్‌కు గజమాలతో ఘన స్వాగతం పలుకుతూ కేసీఆర్, బీఆర్ఎస్ జిందాబాద్, మాగంటి నాయకత్వం వర్ధిల్లాలి అంటు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు నజీర్, ఘని, బషీర్, నర్సింహారెడ్డి, రవిశంకర్, సురేందర్, రాఖేష్ , అరుణ్, చోటు, సిద్దు, ఆనంద్, జబ్బార్, నందు, శివ, జగన్, విలియం, రాజు, మల్లేష్ , ఘఫూర్, అతీక్, రహీంఖాన్, వాజిద్, ప్రసాద్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## జి.ఓ.నెం.317 అమలుపై ఆందోళన చెందిన గ్రంథాలయ ఉద్యోగులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః స్టేట్ సెంట్రల్ లైబ్రరీలో జి.ఓ. నెం.317 అమలుపై ఆందోళన చెందిన గ్రంథాలయ సంస్థ ఉద్యోగులు పెద్ద ఏత్తున టి.ఎన్.జి.ఓ.హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఎస్. ముజీబ్‌హుస్సేనీనికల్సి తమ సమస్యలను ఆయనకు విన్నవించారు. మంగళవారం నాంపల్లి గృహకల్పలోని టి.ఎన్.జి.ఓ.హైదరాబాద్ జిల్లా కార్యాలయంకు గ్రంథాలయ ఉద్యోగులు విచ్చేసి, తమ సమస్యల గోడును ముజీబ్‌హుస్సేనీకి విన్నవించారు. అనంతరం ఎస్.ముజీబ్‌హుస్సేనీ వారిని ఉద్దేశించి మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యలను తాను స్వయంగా రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఆయాచితం శ్రీధర్‌తో ఫోన్‌లో మాట్లాడి ఉద్యోగుల సమస్యలను వారి దృష్టికి తీసుకువెళ్ళుతానని,ప్రస్తుతం రాష్ట్రంలో ఏన్నికల కోడ్ నిబంధనలు ఉన్నాయని,అంతవరకు ఏలాంటి బదిలీలు చేయవద్దని,ఏన్నికల తర్వాత ప్రభుత్వం ఏర్పడిన ఉద్యోగులతో చర్చించి, సమస్యలు పరిష్కరిస్తానని ,అందుకు గౌరవ చైర్మన్,ఉద్యోగులు ఏటువ ంటి ఆందోళన చెందవల్సిన పనిలేదని,వెంటనే సంబంధిత అధికారులు తగు ఆదేశాలు ఇస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి విక్రమ్‌కుమార్,కోశాధికారి జె.బాల్‌రాజ్,శ్రీధర్,గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు శ్రీకేసరి హనుమాన్,రాణి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ వైపు ప్రజలు ఉన్నారు

### ...కర్ణాటక రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి సంతోష్ రాజ్

### ఆరు గ్యారెంటీలతో ప్రజల మధ్యకు వచ్చిన కాంగ్రెస్ పార్టీని ప్రతి ఒక్కరు బలపరచండి



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ఆరు గ్యారెంటీలతో ప్రజల మధ్యకు వచ్చిన కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆదరించి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని కర్ణాటక రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి సంతోష్ రాజ్ పేర్కొన్నారు. బుధవారం ఆల్విన్ కాలనీ లో కాంగ్రెస్ సీనియర్ నాయకులు కపిల్ రాజు నేత నివాసానికి సంతోష్ రాజ్ విచ్చేసి తేనేటి విందులో పాల్గొన్నారు. అనంతరం స్థానిక నాయకులు రామిరెడ్డి, బాలరాజ్, షంషీర్, మహిళ నాయకురాలు శిరీష సత్తూర్ లు మంత్రి వెంబడి ఈస్ట్ సాయి నగర్, వెస్ట్ సాయి నగర్, అల్విన్ కాలనీ, ఆదిత్య నగర్ లలో సుమారు 300 మందితో కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా సంతోష్ రాజు మాట్లాడుతూ పేద బడుగు బలహీనవర్గాల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ప్రధాన ద్యేయమన్నారు. నియోజకవర్గం కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి జగదీశ్వర్ గౌడ్ ను ప్రజలు భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కపిల్ రాజు మాట్లాడుతూ శేరిలింగంపల్లిలో కాంగ్రెస్ పార్టీకి విశేషమైన ఆదరణ ఉందని ప్రజలు కాంగ్రెస్ పార్టీ వైపు చూస్తున్నారన్నారు. చేతి గుర్తుకు ఓటు వేసి అభ్యర్థి విజయానికి సహకరించాల్సిందిగా ప్రజలను కోరారు.

# ఆశీర్వదించి దీవిస్తే.. ఆరు గ్యారంటీలు అమలు : బండి రమేష్

**- మోడీ కేసీఆర్ ప్రభుత్వాలకు ఓటుతో గుణపాఠం చెప్పండి - భర్త గెలుపే లక్ష్యం గా రోడ్ షోలో పాల్గొన్న బండి లకుమాదేవి**



కూకట్ పల్లి మేజర్ న్యూస్, అసమర్థ అబద్దాల అహంకారంతో మత విద్వేష ఫాసిస్టు పాలన కొనసాగిస్తున్న మోడీ , అవినీతిని నియంత్రూవిత్వ కేసీఆర్ పాలనను ప్రజలు ఓటుతో గుణపాఠం చెప్పాలని కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండి రమేష్ సతీమణి బండి లకుమాదేవి అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట్ డివిజన్ మోతినగర్ లో కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి బండి రమేష్, సతీమణి లకుమాదేవి తో రోడ్ షోలో పాల్గొన్నారు. భర్త గెలుపే లక్ష్యంగా సోనియాగాంధీ ఇచ్చిన ఆరు గ్యారెంటీల పథకాలు అందేలా పక్కా ప్రణాళికతో ఇంటింటా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ ప్రజలే మా బలగం కార్యకర్తలే మా బలం అని తెలిపారు. సోనియమ్మ మనకు మళ్ళీ రావాలి ఇందిరమ్మ రాజ్యం అని అన్నారు. మహిళా కార్యకర్తలతో బతుకమ్మ ఆటపాటలతో గెలువు లక్ష్యంగా మనం పని చేయాలని పిలువునిచ్చారు. అన్ని రంగాలలోనూ మహిళలకు ప్రధాన పాత్ర సోనియమ్మ కల్పిస్తుంది అని అన్నారు. అనంతరం బండి రమేష్ మాట్లాడుతూ ఆశీర్వదిస్తే కూకట్ పల్లి మీ అన్ని రంగాల్లో అభివృాఎద్ధి చేసి చూపిస్తానని తెలిపారు. కార్యకర్తలు ఇండియా సరిహద్దులలో సైనికుని లాగ ఈ వారం రోజులు పని చేయాలి అని అన్నారు. అందరు అర్థం చేసుకోని మీరు అలోచించి కాంగ్రెస్ పార్టీ కీ ఓటు వేసి నన్ను గెలిపించి సోనియాగాంధీ కీ, రేవంత్ రెడ్డి కీ బహుమతిగా తీయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కూకట్ పల్లిలో అభివృాఎద్ధి అంటే ఏమిటో చూపిస్తాను అన్నారు. కాలేశ్వరం, మేడిగడ్డ మ్యారేజ్ ఎలాగైతే కూలిందో బిఆర్ఎస్ ప్రభుత్వం కూడా అలాగే కూలిపోతుంది అని తెలిపారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుంది మీకు మీ సమస్యలకు అండగా ఉంటాను అని భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మహిళా కార్యకర్తలు మరియు కాంగ్రెస్ పార్టీ యువకులు తదితరులు పాలుగోన్నారు

# రాజేంద్రనగర్ నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టి పెట్టిన మజ్లీస్ పార్టీ అధినేత అసదుద్దీన్ ఓవైసీ



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః మజ్లీస్ పార్టీ అధినేత,హైదరాబాద్ ఎం.పి. అసదుద్దీన్ ఓవైసీ ఈసారి జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో 9 నియోజకవర్గాల్లో పోటీ చేస్తున్న విషయం పాఠకులకు తెలిసిందే. గతంలో నగరంలో ఏడు నియోజకవర్గాలకు ఏడుగురు పార్టీ ఏమ్మెల్యేలు ఉండగా,ఈసారి అదనంగా జూబ్లీహిల్స్,రాజేంద్రనగర్ నియోజకవర్గాల్లోకూడ ఎన్నికల్లో పోటీచేసేందుకు ఇద్దరు కార్పొరేటర్లను రంగంలోకి దించిన విషయం తెలిసిందే. రాజేంద్రనగర్‌లో ముస్లీం మైనార్టీలు అధికంగా ఉండడంవల్లనే, పార్టీ అధినేత రాజేంద్రనగర్ నియోజకవర్గంమీద ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించి ఈ నియోజకవర్గంనుంచి మజ్లీస్ పార్టీ ఏమ్మెల్యే అభ్యర్థి,కార్వాన్ డివిజన్ కార్పొరేటర్ మందగిరి స్వామి యాదవ్‌తోకల్సి ఎన్నికల ప్రచారం నిర్వహించి, స్థానిక ప్రజలనుకల్సి తమ పార్టీ అభ్యర్థికే ఓటువేసి గెలిపించాలని అభ్యర్థిస్తున్నారు. ప్రస్తుతం రాజేంద్రనగర్ నియోజకవర్గంలో పార్టీ ఏమ్మెల్యే అభ్యర్థి మందగిరి స్వామి యాదవ్ తనవంతు బాధ్యతగా హిందూవుల బస్తీల్లోకూడ ఎన్నికల ప్రచారం నిర్వహించి,స్థానికుల్లో తగిన సానుభూతిని సంపాదించుకుంటున్నారు. స్థానికులుసైతం స్వామి యాదవ్‌కు బ్రహ్మరథంపట్టి,తప్పని సరిగ్గా తమ తరపున మజ్లీస్ పార్టీ గుర్తు అయిన పతంగ్ గుర్తుకు ఓటువేసి గెలిపిస్తామంటూ గట్టీగా చెబుతున్నారు. తమకు నయా పైసా ఇవ్వకపోయిన ఫర్వాలేదుగాని, ఎన్నికల్లో గెలిచిన తర్వాత తమ బస్తీ సమస్యలు పరిష్కరిస్తే అదే చాలంటూ స్వామియాదవ్‌కు విన్నవిస్తున్నారు. ఇదిలా ఉండగా చాంద్రాయణ్‌గుట్ట ఏమ్మెల్యే,అసెంబ్లీలో ప్రతిపక్ష నేత అక్బరుద్దీన్ ఓవైసీకూడ రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారం నిర్వహించేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నారు. పాత నగరంలో నాంపల్లి నియోజకవర్గంలో మజ్లీస్ పార్టీ గడ్డు పరిస్థితిని ఏదుర్కొంటున్న నేపథ్యంలో,తమ పార్టీ ఏమ్మెల్యేల సంఖ్య ఏమాత్రం తగ్గకుండ ఉండేందుకు పార్టీ అధినేత అసదుద్దీన్ ఓవైసీఇప్పటినుంచే తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నారు. అదేవిధంగా జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుంచి షేక్‌పేట్ డివిజన్ కార్పొరేటర్ ఫర్హాన్‌ను పార్టీ అధినేత ఎన్నికల బరిలో నిలపడమేగాక, ఆ నియోజకవర్గం మీదకూడ తగిన దృష్టిని కేంద్రీకరించి ఎన్నికల ప్రచారంను జోరుగా నిర్వహిస్తు న్నారు. మజ్లీస్ పార్టీ పాత నగరంలోని చార్మినార్,మలక్‌పేట్, బహదూర్‌పురా, చాంద్రాయణ్‌గుట్ట, యాకుత్‌పురా నియోజకవర్గాల్లోకూడ పార్టీ అధినేత అసదుద్దీన్ ఓవైసీ ఏమ్మెల్యేల అభ్యర్థులతోకల్సి ఎన్నికల ప్రచారంను శరవేగంగా చేపడుతున్నారు. ఈసారి జరిగే ఎన్నికల్లో మజ్లీస్ పార్టీ గతంలోనున్న 7 సీట్లకు బదులుగా అదనంగా రెండు సీట్లను సంపాదించుకుంటుందా, లేకపోతే, ప్రస్తుతం ఉన్న 7 సీట్లతో సరిపెట్టుకుంటుందా ! అనేది ఎన్నికల ఫలితం వెలువడిన తర్వాత వాస్తవాలు తెలిపోతుంది. అంతవరకు వేచిఉండవల్సిందే.!

# మంగళ్‌హాట్‌లో పర్యటించిన బి.ఆర్.ఎస్. పార్టీ గోషామహల్ ఎమ్మెల్యే అభ్యర్థి నందకిశోర్ వ్యాస్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః బి.ఆర్.ఎస్. పార్టీకి ఓటువేసి తనను గెలిపిస్తే మంగళ్‌హాట్ బస్తీలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని,తాను గత చాలా ఏళ్లుగా గోషామహల్ నియోజకవర్గం ప్రజలకు నిత్యం అండగా నిలిచి,వారి కష్టాల్లో తాను అండగా నిలిచి వారికి పూర్తి సహకారం అందిస్తానని,గత కొన్ని రోజుల క్రితం మంగళ్‌హాట్‌లో రాష్ట్ర మంత్రి కె.టి.ఆర్. సైతం రోడ్డు షోను నిర్వహించి గోషామహల్ నియోజకవర్గంను దత్తత తీసుకుని అభివృద్ధి చేస్తానని వాగ్దానం చేశారని గోషామహల్ నియోజకవర్గం బి.ఆర్.ఎస్. ఏమ్మెల్యే అభ్యర్థి నందకిశోర్ వ్యాస్ స్థానిక ప్రజలను అభ్యర్థించారు. నందకిశోర్ వ్యాస్ మంగళ్‌హాట్‌లోని పలు బస్తీల్లో ఇంటింటికివెళ్ళి,స్థానిక ప్రజలనుకల్సి కరపత్రాలు అందజేసి,వచ్చే ఎన్నికల్లో తనను గెలిపిస్తే,మీరు నిత్యం అందుబాటులో ఉండి,సేవలు అందిస్తానని ఆయన చెప్పారు. కారు గుర్తుకు ఓటువేస్తే గోషామహళ్ నియోజకవర్గం ఎంతో అభివృద్ధిపథంలోకి తీసుకువస్తానని ఆయన అన్నారు.

# గుడిమల్కాపూర్ డివిజన్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించిన కార్వాన్ బి.జె.పి. ఎమ్మెల్యే అభ్యర్థి టి. అమర్‌సింగ్

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః కార్వాన్ నియోజకవర్గంలో రోజు రోజుకు బి.జె.పి. పార్టీపట్ల స్థానికుల్లో ఆదరణ బాగా పెరుగుతుందని, వచ్చే ఎన్నికల్లో ఈసారి స్థానిక ప్రజలు బి.జె.పి. పార్టీకే ఓటువేసి గెలిపించేందుకు ముందుకు వస్తున్నారని బి.జె.పి. కార్వాన్ ఏమ్మెల్యే అభ్యర్థి టి. అమర్ సింగ్ కోరారు. అమర్‌సింగ్ గుడిమల్కాపూర్‌లోని హీరానగర్ తదితర బస్తీల్లో పర్యటించి, ఇంటింటికి వెళ్ళి ఓటర్లనుకల్సి వచ్చే ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుకు ఓటువేసి గెలిపిస్తే, గోల్కొండ కోటమీద కాషాయ జెండాను ఏగురవేస్తానని ఆయన స్థానికులనుకల్సి అభ్యర్థించారు. రాష్ట్రంలో బి.ఆర్.ఎస్.,కాంగ్రెస్ పార్టీలు ప్రజలను మోసంచేసేందుకు కల్లబొల్లి హామీలు ఇచ్చి,మరోసారి ప్రజలను మోసం చేసేందుకు ప్రజలు మాయమాటలు చెబుతున్నాయని,వీరి మాటలను ఏమాత్రం నమ్మవద్దని ఆయన కోరారు. బి.జె.పి. పార్టీ రూపొందించిన పార్టీ మేని ఫెస్టోను తు.చ. తప్పకుండా అమలుచేసి,రాష్ట్రాన్ని అప్పులనుంచి విముక్తి కలిగించి,రాష్ట్రాన్ని ప్రగతిపథంలోకి తీసుకువస్తోందన్నారు.



# పదేళ్లలో అభివృద్ధి శూన్యం

**కాంగ్రెస్ పార్టీవి గ్యారంటీలు కాదు... ఆరు మోసాలు**

**గ్లాజు గుర్తుకు ఓటేద్దాం కూకట్ పల్లి అభివృద్ధి కోసం పాటుపడదాం...**

**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు**



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : బిజెపి బలపరిచిన జనసేన అభ్యర్థి ప్రేమ కుమార్ ను గాజు గ్లాసు గుర్తుకు ఓటు వేసి కూకట్ పల్లి అభివృాఎద్ధికి ప్రతి ఒక్కరు పాటుపడాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పిలువునిచ్చారు. కూకట్ పల్లి నియోజకవర్గంలోని కూకట్ పల్లి డివిజన్ కూకట్ పల్లి గ్రామ రామాలయం నుండి ప్రారంభమైన బీజేపీ బలపరిచిన జనసేన పార్టీ ఉమ్మడి అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ పాదయాత్రలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసి పాల్గొన్నారు. అంతకుముందు ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ స్వర్గీయ వడ్డేపల్లి నర్సింగ్ రావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నవంబర్ 30న జరిగే సార్వత్రిక ఎన్నికలో అమూల్యమైన ఓటును గాజు గ్లాసు గుర్తుకు వేసి ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. కాంగ్రెస్ పార్టీవి గ్యారంటీలు కాదు అవి ఆరు మోసాలని ఎద్దేవా చేశారు. బీజేపీ జనసేన నాయకులు సమిష్టిగా పని చేసి ఉమ్మడి అభ్యర్థి గెలుపుకై శ్రమించాలని అన్నారు. అనంతరం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి పాదయాత్రను ముగించారు. ఈ కార్యక్ర మం లో మేడ్చల్ మల్కాజిగిరి అర్బన్ జిల్లా అధ్యక్షులు పన్నాల హరీష్ రెడ్డి, కూకట్ పల్లి నియోజకవర్గ ఇంచార్జి మాధవరం కాంతారావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాయినేని సూర్యప్రకాష్ రావు, అర్యనపల్లి సూర్యారావు, రాష్ట్ర ఓబీసీ నాయకులు చెదురు పల్లి శ్రీనివాస్ గౌడ్, కాంటెస్టెడ్ కార్పొరేటర్ పవన్, డివిజన్ అధ్యక్షులు అనంత నాగరాజు, పద్మయ్య, రాష్ట్ర నాయకులు, డివిజన్ నాయకులు, కార్యకర్తలు, జనసేన నాయకులు, పవన్ కళ్యాణ్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# లంగర్‌హౌజ్ డివిజన్‌లో పర్యటించిన బిఆర్ఎస్ కార్వాన్ ఎమ్మెల్యే అభ్యర్థి మిత్ర కృష్ణ



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః బి.ఆర్.ఎస్. కార్వాన్ నియోజకవర్గం ఏమ్మెల్యే అభ్యర్థి మిత్ర కృష్ణ లంగర్‌హౌజ్ డివిజన్‌లోని పలు బస్తీల్లో పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా మిత్ర కృష్ణ మాట్లాడుతూ కాంగ్రెస్,బి.జె.పి. పార్టీలకు ఓటువేస్తే, ఆ పార్టీలవల్ల వచ్చేది ఏమిలేదని, త్వరలో జరిగే అసెంబ్లీ ఏన్నికల్లో బి.ఆర్.ఎస్.పార్టీకే ఓటువేసి,సి.ఎం. కె.సి.ఆర్.ను మూడోసారి సి.ఎం.గా చేయాలని ఆయన స్థానిక ప్రజలను అభ్యర్థించారు. జియాగూడవాసులు ఏదుర్కొంటున్న సమస్యలు పరిష్కారానికి నోచుకోవాలంటే, బి.ఆర్.ఎస్. పార్టీకే ఓటువేసి తనను గెలిపించాలని మిత్ర కృష్ణ కోరారు.

# గవర్నర్ తమిళ సైతో జర్నలిస్టు సంఘాల అధినేతల భేటీ



సోమాజిగూడా/మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళ సైతో ప్రజాస్వామ్య పరిరక్షణ వేదిక వ్యవస్థాపక సభ్యులు, సీనియర్ పాత్రికేయులు పాశం యాదగిరి, తెలంగాణ జర్నలిస్టుల ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, అఖిల భారత వర్కింగ్ జర్నలిస్టుల సంఘం జాతీయ అధ్యక్షులు కె.కోటేశ్వర్ రావు, తెలంగాణ జర్నలిస్టుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అనంచిన్ని వెంకటేశ్వరరావు, నామాల విశ్వేశ్వరావు, బెలిద హరినాథ్, రవికుమార్, సిహెచ్.వెంకటేశ్వర్లు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో రాజకీయంగా జరుగుతున్న పరిణామాలపై గవర్నర్ కు వారు వివరించారు. ఎన్నికల సందర్భంగా పాత్రికేయులపై జరుగుతున్న దాడుల గురించి, ఇతర నిఘా విషయాలపై వారు చర్చించారు.

# అంతా గులాబీమయం

● దుండిగల్‌లో దుమ్మురేపిన బిఆర్ఎస్ ఎన్నికల ప్రచారం ● బోనాలతో ఎమ్మెల్యే కేపీ వివేకానందకు ఘన స్వాగతం పలికిన మహిళలు

● అభివృద్ధి మరింత ముందుకు సాగాలంటే బీఆర్ఎస్‌తోనే సాధ్యం : ఎమ్మెల్యే కేపీ వివేకానంద





దుండిగల్ మేజర్ న్యూస్ : అంతా గులాబీమయం.. ఎటు చూసినా గులాబీ జెండా రెపరెపలే. బీఆర్ఎస్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం అభ్యర్థి, ఎమ్మెల్యే కేపీ వివేకానంద ప్రచారానికి అపూర్వ స్పందన లభించింది. అడుగడుగునా వివేకానందకు మద్దతుగా నిలిచి కదం తొక్కారు. తెలంగాణలో ముచ్చటగా మూడోసారి గులాబీ జెండా ఎగరడం ఖాయమని, తెలంగాణ ప్రజలకు ఎంత స్థితప్రజ్ఞత ఉందనేది.. గత రెండు ఎన్నికల్లో రుజువైందని, ఈ సారి కూడా బీఆర్ఎస్ గెలువు ఖాయమని, తెలంగాణలో కొనసాగుతున్న అభివృాఎద్ది మరింత ముందుకు సాగాలంటే బీఆర్ఎస్తోనే సాధ్యమనేది ప్రజలకు బాగా తెలుసునని ఎమ్మెల్యే కేపీ వివేకానంద పేర్కొన్నారు. బుధవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలో ఎమ్మెల్యే కెపి వివేకానంద ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మహిళలు తెలంగాణ బోనాలతో ఎమ్మెల్యే కేపీ వివేకానందకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం హైదరాబాద్ నగరంతో పాటు శివారు ప్రాంతాలు వేగంగా విస్తరించాయన్నారు. అన్ని వర్గాల ప్రజల నివాసానికి ఆమోద్యయోగ్యమైన ప్రాంతంగా ఉండడంతో హైదరాబాదు నగరం నేడు వేగంగా విస్తరిస్తుందన్నారు. అందుకు తగ్గట్టుగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని దుండిగల్ మున్సిపాలిటీలో మౌలిక వసతులు కల్పిస్తూ ఎంతో అభివృాఎద్ధి చేశామన్నారు. రానున్న రోజుల్లో మరింత అభివృాఎద్ధి చేస్తామన్నారు. ఈ అభివృాఎద్ధిని కొనసాగించేందుకు నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో మూడవ నెంబర్ పై ఓటు వేసి భారీ మెజార్టీతో హ్యాట్రిక్ విజయాన్ని అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్లు, వార్డు అధ్యక్షులు, ప్రజా ప్రతినిధులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 6 గ్యారంటీలను అమలు చేస్తాం

● యువతకు ఉపాధి కల్పిస్తా

● జూబ్లీహిల్స్ నియోజకవర్గం ప్రచారంలో జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అజహరుద్దీన్

● కొత్త కొత్త ఆలోచలనాలతో ప్రచారం చేస్తున్న జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నవీన్ యాదవ్



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీల కార్డును ప్రజలకు వివరిస్తూ జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అజహరుద్దీన్ జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నవీన్ యాదవ్ తో కలిసి పర్యటించారు., బిఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తూ బీసీ బందు, మైనారిటీ బందు, పథకాలను బిఆర్ఎస్ బంధు లాగా బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలకు ఇచ్చుకుంటున్నారని ఆరోపించారు. వచ్చే ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేస్తుందని, అవినీతి తో కూరుకుపోయిన బిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులని గద్దె దించాల్సిన సమయం వచ్చిందని, ఎన్నికలు వచ్చాయని ఓట్ల కోసం, మరొకసారి ప్రజలను మోసం చేయడానికి వస్తున్నారని ప్రజలందరూ ఈ విషయాన్ని గమనించి వారికి బుద్ధి చెప్పాలని ప్రజలను కోరారు. జూబ్లీహిల్స్ అభివృాఎద్ధి కోరుకునే వాళ్ళు కాంగ్రెస్ కి ఓటు వేస్తే అందర్నీ కలుపుకొని ఆదర్శవంతమైంది పాలన అందిస్తానని చెప్పారు. అహంకారం తో కూరుకుపోయిన బిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులని గద్దె దించాల్సిన సమయం వచ్చిందని, రాష్ట్రాన్ని అప్పుల తెలంగాణ గా మార్చిన బిఆర్ఎస్ కి ప్రజలు బుద్ధి చెప్పాలన్నారు. కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీల కార్డును ప్రజలకు వివరిస్తూ, బిఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తూ బీసీ బందు, మైనారిటీ బందు, పథకాలను బిఆర్ఎస్ బంధు లాగా బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలకు ఇచ్చుకుంటున్నారని ఆరోపించారు. వచ్చే ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేస్తుందని, అవినీతి తో కూరుకుపోయిన బిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులని గద్దె దించాల్సిన సమయం వచ్చిందని, ఎన్నికలు వచ్చాయని ఓట్ల కోసం, మరొకసారి ప్రజలను మోసం చేయడానికి వస్తున్నారని ప్రజలందరూ ఈ విషయాన్ని గమనించి వారికి బుద్ధి చెప్పాలని ప్రజలను కోరారు. ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని కెసిఆర్ అప్పుల తెలంగాణగా చేసింద్రు అని, గత టిఆర్ఎస్ ప్రభుత్వం పేదలకు ఇండ్లు కట్టుకోవడానికి ఆరు లక్షల రూపాయలు ఇస్తామని ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని, పేదలందరికీ కాంగ్రెస్ హాయంలోనే న్యాయం జరిగిందని గుర్తు చేశారు. కార్యక్రమం లో యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ఎస్యుఐ నాయకులు, తెలుగు దేశం పార్టీ అభిమానులు, సెటిలర్స్, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు, బస్తీ వాసులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# నిజాం కాలేజీ లేడీస్ హాస్టల్ ముందు విద్యార్థినుల ఆందోళన

హిమాయత్ నగర్ ,మేజర్ న్యూస్ : గత నెల రోజులుగా హాస్టల్లో నీటి సరఫరా సరిగా లేదంటూ బుధవారం రోడ్డుపై బైఠాయించి నిరసనకు దిగిన నిజాం కళాశాల విద్యార్థినిలు. ఈ విషయంపై కాలేజ్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ,డాక్టర్ భీమాకు పలుమార్లు తెలిపిన పట్టించుకోవడంలేదని ఆవేదన చెందారు. తాము తీవ్ర ఇబ్బందులు పడుతున్న కాలేజీ సిబ్బంది సైతం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని చెప్పారు. లక్ష రూపాయలు పెట్టి మోటార్ రిపేర్ చేసినా తమ సమస్య పరిష్కారం కాలేదని ఆవేదన చెందారు. తమ సమస్యను పరిష్కరించేంతవరకు ఆందోళన కొనసాగిస్తామని విద్యార్థులు వెల్లడించారు. నిరసన తెలువుతున్న విద్యార్థులను అబిడ్స్ పోలీసులు అరెస్టు చేసి స్టేషన్కు తరలించి విద్యార్థులను భయభ్రాంతులకు గురి చేశారు.



# సికింద్రాబాద్‌లోని ఐదు మున్సిపల్ డివిజన్లలో మెజారిటీ తథ్యం

పెరుగుతున్న ప్రజాదరణకు బీఆర్ఎస్ కార్యకర్తల కృషి కారణం

-డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్



సీతాఫలమండి, మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం హాట్రిక్ సాధిస్తుందని, తాము కూడా హ్యాట్రిక్ సాధించడం తథ్యమని డిప్యూటీ స్పీకర్, సికింద్రాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి తీగుల్ల పద్మారావు గౌడ్ అన్నారు. బుధవారం సీతాఫలమండి లో స్థానిక కార్పొరేటర్ సామల హేమతో కలిసి ఎన్నికల ప్రచార పాదయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తమ ఎన్నికల ప్రచారానికి ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోందని అన్నారు. సికింద్రాబాద్ నియోజకవర్గం లోని ఐదు డివిజన్ల మధ్య మెజారిటీ సాధించేందుకు పోటీలు నెలకొనడం తమ పార్టీ కార్యకర్తల ఆత్మ విశ్వాసానికి దర్పణమని అన్నారు. సికింద్రాబాద్ నియోజకవర్గం అన్ని రంగాల్లో పురోగమించిందని తెలిపారు. కార్పొరేటర్‌లు కంది శైలజ, రాసూరి సునిత, నేతలు కరాటే రాజు, కిరణ్ కుమార్ గౌడ్, రామేశ్వర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.




ముషీరాబాద్ నియోజకవర్గంలో రెడ్డి వె ల్ఫేర్ నేతల ఆధ్వర్యంలో నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి ఎం.అంజన్‌కుమార్ యాదవ్‌కు సంఘీభావం తెలిపారు.బాకారంలో ఈ కార్యక్రమం జరిగింది.రెడ్డి వెల్ఫేర్ నేత అంజిరెడ్డి ఆధ్వర్యంలోజరిగిన ఈ సమావేశంలో నేతలు జనార్ధన్‌రెడ్డి(సరోజిని నాయుడు కాలేజీ), భలవంత్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, రామానంద్‌రెడ్డి, రావి వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు. 200మందికి పైగా రెడ్డి సామాజిక వర్గం అంజన్‌కు మద్దతు తెలిపారు **-ముషీరాబాద్,మేజర్‌న్యూస్**

# మున్నూరు కాపుల ఆత్మీయ సమ్మేళనం



హయత్ నగర్, మేజర్ న్యూస్: చింతలకుంట పల్లవి గార్డెన్స్ లో దిల్ సుఖ్ నగర్, ఎల్బీనగర్ మున్నూరు కాపు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో దసరా, దీపావళి ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య, ఎల్బీనగర్ బీ ఆర్ ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పాల్గొన్నారు.

# జనసేన వినూత్న ప్రచారం

● పూర్తి మద్దతునిస్తున్న బిజెపి నేతలు ● కలిసి వస్తున్న జనం విజయమే లక్ష్యంగా దూసుకెళ్తున్న జనసేన ● కళాకారులతో అదిరిపోయే డ్యాన్స్ ● యువతను ఆకట్టుకునేందుకు ప్రయత్నం ● పనిలో పనిగా భారీ ర్యాలీలు, ప్రదర్శనలు ● భారీ ఆదిత్యంతో గెలిపించాలని జనసేన అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ విజ్ఞప్తి ● జనసేన అభ్యర్థి ముమ్మారెడ్డి గెలుపు ఖాయం బిజెపి మైనార్టీ సెల్ రాష్ట్ర నాయకులు షేక్ షాజహాన్



కె.పి.హెచ్.బి. కాలనీ మేజర్ న్యూస్: భారతీయ జనతా పార్టీ బలపరిచిన జనసేన అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ ను గెలిపించాలని కోరుతూ ప్రత్యేకించి యువత డాన్సులు చేస్తూ ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. పలు ప్రధాన కూడళ్లలో నృ ఎత్యాలు చేస్తూ ఓటర్లను జనసేన అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ గాజు గ్లాస్ గుర్తుపై ఓటు వేయాలని కోరుతున్నారు. నియోజకవర్గంలోని పలు ప్రధాన ప్రాంతాల్లో నిర్వహిస్తున్న డాన్సులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. నియోజకవర్గంలోని పలు ప్రధాన ప్రాంతాల్లో భారతీయ జనతా పార్టీ సహకారంతో జనసేన నిర్వహించిన భారీ ర్యాలీలో పెద్ద ఎత్తున జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. దారి పొడుగునా జనసేన అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ గుర్తు గాజు గ్లాసు పై ఓటు వేసి గెలిపించాలని



అభ్యర్థిస్తున్నారు. దీనికి ప్రజల నుండి అనూహ్య స్పందన లభిస్తుంది. కూకట్పల్లి లో నిర్వహించిన భారీ ర్యాలీలో ఓపెన్ టాప్ జీబీ పై జనసేన అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్, బిజెపి మైనార్టీ సెల్ రాష్ట్ర నాయకులు షేక్ షాజహాన్, బిజెపి నాయకులు పి హరీష్ రెడ్డి, నాయినేని సూర్య ప్రకాశ్ రావు, అద్వానీ సూర్యారావు, వడ్డేపల్లి రాజేశ్వరరావు, కార్పొరేటర్ మహేందర్, శ్రీకర రావు, వై పద్మయ్య, సాయినాథ్ రెడ్డి, జనసేన నాయకులు కొల్లా శంకర్ మండలి దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీని గెలిపించండి

## - కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి



హయత్ నగర్, మేజర్ న్యూస్: ఎన్నికల ప్రచారంలో భాగంగా హయత్ నగర్ డివిజన్ పరిధిలోని బంజారా కాలనీ,అంబేద్కర్ నగర్ కాలనీ, రంగనాయకుల కాలనీతో పాలు పలు కాలనీల్లో స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి పాదయాత్ర నిర్వహించారు. కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి ప్రజా నాయకుడు, సమాజ సేవకుడు అయినా బీజేపీ ఎల్బీనగర్ ఎమ్మెల్యే అభ్యర్థి సామ రంగారెడ్డి ని గెలిపించండని ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఎల్బీనగర్ ప్రాంతం కబ్జాలకు గురి కాకుండా ఉండాలంటే బిజెపిని గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉందన్నారు. ప్రచారంలో పార్టీ సీనియర్ నాయకులు, పార్టీ కార్యకర్తలు, కాలనీవాసులు, జీవన్ అన్న సైన్యం తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్, కాంగ్రెస్‌లకు బీజేపీయే ప్రత్యామ్నాయం : కూన శ్రీశైలం గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : తెలంగాణలో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు ప్రత్యామ్నాయం బీజేపీయేనని ప్రజలు భావిస్తున్నారని, సంస్థాగత నిర్మాణం విషయంలో కాంగ్రెస్, బిఆర్ఎస్ లతో పోలిస్తే బీజేపీయే బలంగా ఉందని కుత్బుల్లాపూర్ బీజేపీ అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్ పేర్కొన్నారు. బుధవారం కుత్బుల్లాపూర్ 131 డివిజన్ లోని వెంకటేశ్వర నగర్, ఇంద్ర సింగ్ నగర్, వాణి నగర్, మహేందర్ నగర్, కాకతీయ నగర్, అంబేద్కర్ నగర్, చెరుకుపల్లి కాలనీలలో కుత్బుల్లాపూర్ బీజేపీ అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్ ఇంటింటికి తిరుగుతూ, ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ నెల 30 న జరిగే ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుకు ఓటేసి, తనని గెలిపించాలని ఓటర్లను కోరారు. కుత్బుల్లాపూర్ డివిజన్ లో బీజేపీ ప్రచారానికి పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చి, కూన శ్రీశైలం గౌడ్ కు మద్దతుగా గెలిచారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని నమ్మే పరిస్థితుల్లో ప్రజలు లేరని, కాంగ్రెస్ కి ఓటేస్తే ఎన్నికలయ్యాక కెసిఆర్ పార్టీలో చేరుతారని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ పని ఖతమైందని, ప్రజలంతా బిజెపి వైపే ఉన్నారని అన్నారు. ఎన్నికల సందర్భంగా ఆయన తన హామీలను ప్రజలకు వివరించారు. బస్తీలలో మౌలిక సౌకర్యాలతో పాటు, పేదలకు ఇండ్లు, రేషన్ కార్డులు, పెన్షన్లు ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. తెలంగాణ ఉద్యమకారులందరినీ గౌరవించుకుంటామని వారికి ఇండ్లు పెన్షన్లు ఇప్పిస్తామని అన్నారు. కార్మికుల సంక్షేమ కొరకు ప్రత్యేక సంక్షేమ బోర్డును కుత్బుల్లాపూర్ లో ఏర్పాటు చేస్తామని, జీడిమెట్ల ఈఎస్ఐ ఆసుపత్రిని ఆధునీకరించి, ఎర్రగడ్డ ఈఎస్ఐ ఆసుపత్రికి దీటుగా అందరికీ అందుబాటులోకి తెస్తామని అన్నారు. అన్ని కుల సంఘాలకు సంక్షేమ భవనాలు ఏర్పాటు చేస్తామని, పేదలు శుభకార్యాలు చేసుకునేందుకు ప్రైవేటు ఫంక్షన్ హాల్స్ కు దీటుగా మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్స్ నిర్మించి పేదలకు ఉచితంగా అందుబాటులోకి తెస్తామని తెలిపారు. ఐడిపిఎల్ చౌరస్తా నుండి గడ్డి మైసమ్మ వరకు ఫ్లై ఓవర్లు ఏర్పాటు చేస్తామని అన్నారు. ఈనెల 30వ తారీకు జరిగే ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుకు ఓటేసి తనను గెలిపించాలని ఓటర్లను కోరారు. ప్రచారంలో స్థానికంగా నెలకొన్న సమస్యలను తెలుసుకోవడంతో పాటు, వాటి పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు



బీఆర్ఎస్ పార్టీ క్యాంప్ ఆఫీస్ ఆర్టీసీ క్రాస్ రోడ్స్ లో .ఎటఛీమ్మెల్యే ముఠా గోపాల్ ప్రారంభించారు. ముఠా జటఛీటసింహ యం.ప్రటఛీభాకర్ గుఛీప్త విజ్ఞయ్ రాజ్ఞుకేష్ పాల్గొన్నారు.
**ముషీరాబాద్ మేజర్ న్యూస్**

# గోషామహల్ ఫీల్‌ఖానా జైన్ మందిర్ ప్రాంతంలో నిర్వహించిన పాదయాత్రలో పాల్గొన్న కాంగ్రెస్ అభ్యర్థి సునీతారావు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః గోషామహల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఏమ్మెల్యే అభ్యర్థి ఎం. సునీతారావు ముదిరాజ్ బుధవారం నియోజకవర్గం గోషామహల్ ఫీల్‌ఖానాలోని జైన్‌మందిర్ పరిసరాల్లో పార్టీ నేతలతోకల్సి పాదయాత్రచేసి, ఓటర్లనుకల్సి ఆరు గ్యారంటీలకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉండి, ఏన్నికల మేనిఫెస్టోలో పార్టీ ఇచ్చిన హామీలన్ని నేరవేసే శక్తి కేవలం కాంగ్రెస్ పార్టీకే ఉందని కాంగ్రెస్ పార్టీ ఏమ్మెల్యే అభ్యర్థి ఎం. సునీతారావు స్థానిక ప్రజలనుకల్సి అభ్యర్థించారు. స్థానిక బి.జె.పి. ఏమ్మెల్యే స్థానిక సమస్యలను పట్టించుకోకుండ నియోజకవర్గంను అశ్రద్ధ చేశారని,అందుకే రోడ్లమీద మురికినీరు నిలిచిపోయి,రోడ్లు దుర్గంధభరితంగా మారాయని ఆమె విమర్శించారు. వచ్చే ఏన్నికల్లో తనను గెలిపిస్తే, గోషామహల్ నియోజకవర్గంను ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని ఆమె స్థానికులను కోరారు.

# కుటుంబ పాలనకు చరమగీతం పాడుదాం

## - సికింద్రాబాద్ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి మేకల సారంగ పాణి

సికింద్రాబాద్ మేజర్ న్యూస్; కుటుంబ పాలనకు చరమగీతం పాడుదాము అని సికింద్రాబాద్ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి మేకల సారంగా పాణి అన్నారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా తార్నాక డివిజన్ లోని చింతల్ బస్తీ, తార్నాక, గోకుల్ నగర్, సండే మార్కెట్, నాగార్జున నగర్, హనుమాన్ నగర్ ప్రాంతాల్లో మేకల సారంగా పాణి పాదయాత్ర చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రజా వ్యతిరేక పాలనను అవలభిస్తున్న బీ ఆర్ ఎస్ ప్రభుత్వంకు ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని పేర్కొన్నారు.బిజెపి ప్రభుత్వం మైనారిటీల సంక్షేమం పెద్ద పీఠ వేసినట్లు పేర్కొన్నారు. సికింద్రాబాద్ నియోజకవర్గం లో ప్రజలు మార్పును కోరుకుంటున్నారని,ఈసారి బిజెపి ప్రభుత్వం అధికారం లోకి రావడం ఖాయమని అన్నారు.బీసీ ల పక్షపాతి మోడీ అని, తెలంగాణ లో బిజెపి బీసీ ముఖ్యమంత్రి నీ ప్రకటించడం హర్షణీయం అని పేర్కొన్నారు. సికింద్రాబాద్ లో బిజెపి జెండాను ఎగురవేస్తారు తెలిపారు. ఈ కార్యక్రమం లో బిజెపి తార్నాక డివిజన్ అద్యక్ష్యులు రాము వర్మ, వేణు యాదవ్, వెంకటేష్ గౌడ్, పోచయ్య యాదవ్, సుబ్బారావు,ప్రకాష్, అనిత,అనూష, వేణు తదితరులు పాల్గొన్నారు.



# నీళ్లు, నిధులు, నియామకాల పేరుచెప్పి లక్షల కోట్లు కొల్లగొట్టారు

**- ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారు -సీఎం కేసీఆర్‌పై మండిపడ్డ మాజీ కేంద్ర మంత్రి పురందేశ్వరి**






వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: నీళ్లు, నిధులు, నియామకాల్లో జరుగుతున్న అన్యాయాన్ని ఎదిరించి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో వాటిని సరైన రీతిలో అమలు చేయకపోగా గద్దెనెక్కిన తర్వాత ఈ పదేళ్లలో వాటి పేరుచెప్పి లక్షల కోట్లు కొల్లగొట్టిన ఘనత సీఎం కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వానికి దక్కుతుందని బీజేపీ ఏపీ అధ్యక్షురాలు, మాజీ కేంద్ర మంత్రి దగ్గుపాటి పురందేశ్వరి పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం వెంగళరావునగర్ డివిజన్ వెస్ట్ శ్రీనివాస్ నగర్ కాలనీ సామాజిక భవనంలో బుధవారం మీట్ అండ్ గ్రీట్ పేరుతో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పురందేశ్వరి మాట్లాడుతూ నీళ్లు, నిధులు, నియామకాల్లో రాష్ట్ర ప్రభుత్వం గత పదేళ్లలో చేసిన అన్యాయం అంతా ఇంతా కాదన్నారు. రాష్ట్రం ఏర్పడ్డప్పుడు మిగులు బడ్జెట్‌తో ఉన్న రాష్ట్రాన్ని 3 లక్షల 66 వేల కోట్ల అప్పులపాలు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా రాష్ట్రం అన్ని రంగాల్లో తీవ్రంగా నష్ట పోవడమేగాక, ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా తమ పబ్బం గడుపుకోడానికి సీఎం కేసీఆర్, ఆయన పార్టీ వర్గాలు కంకణం కట్టుకున్నారని తీవ్రంగా మండిపడ్డారు. ఆవు చేలో మేస్తే, దూడ గట్టున మేస్తుందా అన్న చందంగా ఓ వైపు బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ అవినీతికి పాల్పడుతుంటే పార్టీ వర్గాలు కూడా అదే కోవలో రాష్ట్రాన్ని దోచుకుంటున్నారని ఆమె ఆరోపించారు. కాళేశ్వరం పేరుతో లక్షల కోట్ల రూపాయల ప్రజాధనం కొల్లగొట్టడమేగాక, ఎక్కడా నాణ్యతా ప్రమాణాలు పాటించలేదన్నారు. గ్రామీణాభివృద్ధి కోసం కేంద్రం తమ వాటా నిధులు కేటాయిస్తున్నా, రాష్ట్రంలోని సర్పంచులకు తగిన వేతనాలు, నిధులు ఇవ్వకుండా మింగేస్తున్నారని వాపోయారు. టీఎస్‌పీఎస్సీ అంటే నియామకాలు జరిగించే ఓ వ్యవస్థ అని, అయితే అది ఏ విధంగా తయారైందో అందరికీ తెలుసన్నారు. ఈ పరిస్థితుల్లో ఇంకా ఇటువంటి ప్రభుత్వాన్ని మళ్లీ గద్దెనెక్కించడానికి ప్రజలు సిద్ధంగా లేరని, ఈసారి స్వచ్ఛమైన బీజేపీ పాలననే తెలంగాణ ప్రజలు కోరుకుంటున్నారని దగ్గుపాటి పురందేశ్వరి పేర్కొన్నారు. బీజేపీలో కాంగ్రెస్, బీఆర్ఎస్ మాదిరిగా కుటుంబ పాలన ఉండదని, సామాన్యులు సైతం అగ్రస్థానానికి వెళ్లవచ్చని వివరించారు. ఇదిలా ఉండగా జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఇప్పటి వరకు ఉన్న ప్రజా ప్రతినిధి ఏ విధంగా వ్యవహరించారో, తన సొంత కార్యకర్తలమీదనే ఏవిధంగా వ్యవహరించారో అందరికీ తెలుసని, ఈ క్రమంలో మంచి వ్యక్తిగా పేరున్న లంకల దీపక్‌రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించి, ప్రజలకు నిస్వార్థ సేవచేసే భాగ్యం కలిగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు గౌతమ్‌రావు, జూబ్లీహిల్స్ అసెంబ్లీ సీనియర్‌నాయకులు కుంబాల గంగరాజు, కిలారి మనోహర్, అట్లూరి రామకృష్ణ, ప్రేమ్‌కుమార్, బంగారు ప్రశాంత్, సుప్రియ, అనంతలక్ష్మి, అల్లం సంగీత, నందికాశి విజయ్‌కుమార్, శివకుమార్, అల్లం ఈశ్వర్, పులిరామ్, బడుగు సతీష్, చంద్రశేఖర్, షర్మిలా జాదవ్, స్వప్న, నాగమణి, కొత్త వెంకటేశ్, శ్రీనివాస్‌గౌడ్‌తోపాటు పెద్ద ఎత్తున పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, వివిధ కాలనీల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డివిజన్‌లోని వివిధ కుల సంఘాల నాయకులు మాజీ కేంద్ర మంత్రి దగ్గుపాటి పురందేశ్వరిని కలిసి ప్రత్యేకంగా తమ మద్దతును బీజేపీకి ప్రకటించారు.

## చందానగర్ శ్రీ భవాని శంకరాలయంలో వైభవంగా లక్ష బిల్వార్చన ....లక్ష కుంకుమార్చన







మియాపూర్,మేజర్ న్యూస్ : చందానగర్ విశాఖ శ్రీ శారద పీఠ పాలిత శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయ సముదా యంలో కార్తీక మాసోత్సవాన్ని పురస్కరించు కుని బుధవారం శ్రీ భవాని శంకరాల యంలో సామూహిక లక్ష బిల్వార్చన పూజా కార్యక్రమాలను అర్చ కులు వైభవంగా నిర్వహిం చారు.ఆలయం గర్భగుడిలోని శివలింగానికి ఆవు పాలు,ఆవు నెయ్యి,పట్టుతేనె,ఆవు పెరుగు, పంచదార,ద్రాక్ష రసము, బత్తాయి, మామిడి పండ్ల రసాలు, గంధం ,విభూది, అన్నం,మహా కలశ కుంభాభిషేకం,సామూహిక లక్ష బిల్వార్చన,లక్ష కుంకుమార్చన, చేపట్టారు. జగత్ కళ్యాణార్థం శాంతి భవాని శంకర స్వామి కళ్యాణం జరిపించారు.పూజలో పాల్గొన్న దాతలను ఘనంగా సత్కరించి,అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు ఇచ్చారు.ఈపూజ కార్యక్రమంలో కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు.

# తెలంగాణ రాష్ట్రం ఐటీ రంగంలో విదేశాలతో పోటీ పడుతోంది

**-మాగంటి గోపీనాథ్ -రూ.50 లక్షల ప్యాకేజీ ఉద్యోగం సంపాదించిన ఈషా కావూరికి అభినందనలు**



వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: నేడు తెలంగాణ రాష్ట్రం ఐటీ రంగంలో విదేశాలతో పోటీ పడుతోందని జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి గోపీనాథ్ పేర్కొన్నారు. వెంగళరావునగర్ డివిజన్ వెస్ట్ శ్రీనివాస్ నగర్ కాలనీ కార్యదర్శి రవీందర్‌రావు కూతురు ఈషా కావూరి కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ చేసి మైక్రోసాఫ్ట్ కంపెనీలో సంవత్సరానికి 50 లక్షల రూపాయల ప్యాకేజీ ఉద్యోగం సంపాదించిన సందర్భంగా ఏర్పాటు చేసిన అభినంన సభకు మాగంటి గోపీనాథ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఈషా కావూరికి ఆయన పుష్పగుచ్ఛం అందజేసి అభినందించారు. అనంతరం మాగంటి మాట్లాడుతూ ఈరోజు తెలంగాణ రాష్ట్రం ఐటీ రంగంలో విదేశాలతో పోటీ పడుతోందంటే అందుకు కారణం కేసీఆర్ అని గుర్తు చేశారు. అన్ని దేశాల నుండి కంపెనీలు ఒక హైదరాబాద్ సిటీలోనే పెట్టుబడులు పెడుతున్నాయంటే అ ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. హైదరాబాద్ సిటీని ఒక న్యూయార్క్‌లాగా తీర్చిదిద్దిన ఘనత కూడా ఆయనకే దక్కుతుందని మాగంటి పేర్కొన్నారు. ప్రతి ఒక్కరికి ఉన్నత చదువుల కోసం అనేక సంక్షేమ పథకాలు పెట్టి ఒక్క రూపాయి ఖర్చు కూడా లేకుండా మెరుగైన విద్యను అందించి వారికి ఇక్కడే ఉద్యోగాలు వచ్చేలా అనేక కంపెనీలు తెచ్చి ఐటీ రంగంలో దేశంలోనే తెలంగాణను నెంబర్ 1గా ఉంచారన్నారు. ఈ క్రమంలో యువత ప్రతి ఒక్కరూ ఆలోచించి ఓటు వేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం నాయకులు వెంకటేశ్వరరావు, రవీంద్రరావు, సత్యనారాయణ, రాజు, నాగేశ్వరరావు, శ్రీనివాస్‌రావు, విజయ్‌కుమార్, రామకృష్ణ తదితరులతోపాటు కాలనీ వాసులు పాల్గొన్నారు.



సుందరయ్య విజ్ఞాన్ భవన్ లో విమల సాహితీ సమితి జాతీయ సాహిత్య పురస్కారం, విమల సాహితీ అధ్యక్షులు డా జెల్ది విద్యాధర్ రావు ఐ ఆర్ ఎస్, ప్రజాకవి, ఎమ్ ఎల్ సి శ్రీ టఛీరేటి వెంకన్న, కళారత్న బికఛ్కి క్రిజష్ణ, ప్రొఫెసర్ జీ వి రత్నాకర్, ఆచార్య క్చటొలకలూరి ఇనాక్, చేతులమీదుగా పెద్దూరి ఎటెంకజ్జటఛీదాస్ గ సన్మానం అందుకున్నారు

**ముషీరాబాద్ మేజర్ న్యూస్**

# జూబ్లీహిల్స్ బీజేపీలో చేరికలు

**-పార్టీలో చేరిన టీడీపీ ఎస్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాల్ మాదిగ -కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించిన మాజీ కేంద్రమంత్రి పురందేశ్వరి**



వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ తేదీ సమీపిస్తున్న కొద్దీ జూబ్లీహిల్స్ బీజేపీలో భారీ చేరికలు జరుగుతున్నాయి. వివిధ పార్టీల నుండి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున బీజేపీలో చేరుతున్నారు. ఈ క్రమంలోనే టీడీపీ ఎస్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.పాల్ మాదిగ బుధవారం బీజేపీలో చేరారు. వెంగళరావునగర్ డివిజన్ వెస్ట్ శ్రీనివాస్ నగర్ కాలనీలో మాజీ కేంద్ర మంత్రి దగ్గుపాటి పురందేశ్వరి సమక్షంలో ఆయన బీజేపీలో చేరారు. పాల్ మాదిగకు కండువా కప్పి ఆమె సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. పాల్ మాదిగ వెంట పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు పార్టీలో చేరారు. వీరితోపాటు వివిధ కుల సంఘాల నాయకులు జూబ్లీహిల్స్ బీజేపీ అభ్యర్థి లంకల దీపక్‌రెడ్డికి తమ మద్ధతును ప్రకటించారు. ఈ కార్యక్రమంలో అభ్యర్థి లంకల దీపక్‌రెడ్డితోపాటు పార్టీ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు గౌతమ్‌రావు, పార్టీ నాయకులు కుంబాల గంగరాజు, జిల్లా ఉపాధ్యక్షులు కిలారి మనోహర్, అట్లూరి రామకృష్ణ, ప్రేమ్‌కుమార్, బంగారు ప్రశాంత్, బీజేపీ బోరబండ డివిజన్ అధ్యక్షులు కొత్త వెంకటేశ్, పార్టీ గిరిజన మోర్చా రాష్ట్ర కో-ఆర్డినేటర్ షర్మిలా జాదవ్, శ్రీనివాస్‌గౌడ్, బీజేపీ సీనియర్ నాయకులు కాట్రాజ్ రాజ్‌కుమార్, అనన్యరెడ్డి, చిరంజీవి, శంకర్‌రెడ్డి, మన్మథ, సుప్రియ, అనంత లక్ష్మి, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సీతాఫలమండి డివిజన్‌లో కాంగ్రెస్ అభ్యర్థి ఆదం సంతోష్ పాదయాత్ర



సీతాఫలమండి, మేజర్ న్యూస్: బుధవారం రోజున సికింద్రాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదం సంతోష్ కుమార ఎన్నికల ప్రచారంలో భాగంగా శ్రీనివాస్ నగర్, షాబాజ్ గూడా, సౌరాల బస్తీ, తదితర బస్తీలలో పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదాం సంతోష్ కుమార్ మాట్లాడుతూ ఇంటింటికి వెళ్లి ఓటర్లను విజ్ఞప్తి చేస్తూ తనను అత్యధిక భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు కొండల్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రచారం.. సకుటుంబ సపరివార సమేతం

నిజాంపేట్ మేజర్ న్యూస్ : ఎన్నికల ప్రచారంలో సకుటుంబ సపరివార సమేతంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొలన్ హన్మంత్ రెడ్డి దూసుకుపోతున్నారు. బుధవారం బాలాజీ నగర్ కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశానికి నాయకులతో పాటు ఎమ్మెల్యే అభ్యర్థి కొలన్ హన్మంత్ రెడ్డి కూతురు కొలన్ మేఘనా రెడ్డి హాజరయ్యారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొలన్ హన్మంత్ రెడ్డికి మద్దతుగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి ప్రతిరోజు పాదయాత్రలో పాల్గొని పార్టీ కార్యాలయాలను ఓపెన్ చేస్తూ కార్యకర్తల్లో చైతన్యం నింపుతూ ముందుకు సాగుతున్నారు. కాలనీ వాసులు అందరితో చర్చించి, కాలనీలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు మేఘనా రెడ్డి. కాలనీవాసులందరూ శ్రీనివాస్ రెడ్డికి ఇప్పటివరకు చేసిన మంచి పనులను బట్టి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కాలనీలో ఇప్పుడున్న ప్రతి ఒక్క సమస్యను తను తీరుస్తానని చెప్పారు. కాలనీ వాసులు అందరూ హస్తం గుర్తుకు ఓటేయాలని విజ్ఞప్తి చేశారు. అలానే ప్రతి ఒక్కరూ అపార్ట్మెంట్లో వాళ్లు బాధ్యత తీసుకొని ఇరుగుపొరుగు వాళ్లతో చెప్పి ఓటు వేపియాల్సిందిగా కోరారు. అనంతరం శ్రీనివాస్ రెడ్డి శ్రీనివాస్ కాలనీ పార్క్ కి వెళ్లి అక్కడ ప్రజలతో చర్చించి వారి ప్రతి ఒక్క సమస్య గురించి తెలుసుకొని కాంగ్రెస్ పార్టీ గెలిచిన తర్వాత వాటిని పరిష్కరిస్తానని మాటిచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా జూలకంటి లక్ష్మారెడ్డి , విద్యాసాగర్ రెడ్డి, దాసరి మహేష్, ఇంద్ర, మధుసూదన్ రెడ్డి, శ్రీశైలం యాదవ్, క్రాంతి, కెఎస్ఆర్ సైన్యం భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



# ఏషియన్ ఫిన్ స్విమ్మింగ్ పోటీలకు స్టీఫెన్ కుమార్ ఎంపిక

### స్విమ్మర్ స్టీఫెన్ కుమార్‌కు అభినందనలు తెలిపిన పలువురు ప్రముఖులు

### ఏషియన్ స్విమ్మింగ్ పోటీల్లో బంగారు పతకం సాధించడమే తమ లక్ష్యం : స్విమ్మర్ స్టీఫెన్ కుమార్



అంబర్‌పేట్, మేజర్‌న్యూస్ : థాయిలాండ్ దేశంలోని పుకెట్ నగ రంలో ఈ నెల 24 నుంచి 28వ తేదీ వరకు జరగనున్న 6వ ఏషియ న్ జూనియర్ ఫిన్ స్విమ్మింగ్ చాంపి యన్ షిప్ పోటీలకు తెలంగాణ రా ష్ట్రం నుంచి హైదరాబాద్ బర్కత్ పుర ప్రాంతానికి చెందిన స్టీఫెన్ కు మార్ (19) ఎంపికయ్యారు. ఫిన్ స్విమ్మింగ్ పోటీలలో 50 మీటర్లు, 100 మీటర్లు. 400 మీటర్లు, మోనోఫిన్, బైఫిన్ పోటీలలో స్టీఫెన్ కుమార్ పాల్గొననున్నట్లు బుదవా రం బర్కత్ పురలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు తెలి పారు. ఇంటర్ పూర్తి చేసిన ఈ వి ద్యార్థి ప్రముఖ అంతర్జాతీయ ఫిన్ స్విమ్మర్ గంధం క్వీని విక్టోరియా కుమారుడు కావడం గమనార్హం. అదేవిధంగా వారి ఇరువురికి స్వి మ్మింగ్ కోచ్ దినేష్ రజోరియా కావ డం విశేషం. ఈ సందర్భంగా స్టీఫెన్ కుమార్ మాట్లాడుతూ...ఆసియా ఖండంలో ని వివిధ దేశాలు పాల్గొం టున్న ఈ పోటీల్లో తాను ఈపోటీ లకు ఎంపికై.. ఆడడం సంతోషంగా ఉంది అన్నారు. ఈ పోటీల్లో మెడ ల్ సాధించి భా రత కీర్తి ప్రతిష్ఠలను నలుదిశల చాటిచెబుతానన్నారు. ఈ నెల 23న రాత్ర శంషాబాద్ వి మానాశ్ర యం నుంచి థాయిలాండ్ బయలు దేరుతున్నట్లు ఆయన తెలిపారు.

# ఎన్నికల నిబంధనలు పాటించాలి

### - మద్యం నియంత్రణకు పటిష్ట చర్యలు - ఎక్సైజ్ సూపింటెండెంట్ రవీందర్ రావు

హయత్ నగర్ మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్రంలో సాదారణ ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చినప్పటి నుంచి ప్రోహిబిషన్,ఎక్సైజ్ శాఖ సరూర్ నగర్ ఎక్సైజ్ యూనిట్ ఆధ్వర్యంలో జరిగిన దాడుల్లో స్వాదీనం చేసుకున్న మద్యం, గంజాయి, నల్ల బెల్లం, సుంకం చెల్లించని మద్యం, వాహనాలను సీజ్ చేసినట్లు సరూర్ నగర్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ టి.రవీందర్ రావు వెల్లడించారు.బుధవారం హాయత్ నగర్ లో ఉన్న ఎక్సైజ్ శాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మొత్తంగా ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చినప్పటి నుంచి 5604 లీటర్ల మద్యం సీజ్ చేశామని దీని విలువ ఛ8లక్షల 40 వేలు సుంకం చెల్లించని మద్యం,82 లీటర్లు సీజ్ చేశామని దీని వలన 27లక్షల 72 వేలు 3) నల్లబెల్లం 30 టన్నులు సీజ్ చేశామని దీని విలువ1కోటి 20 లక్షలు స్వాదీనం చేసుకున్న వాహనాలు (8) 260 కేసులు నమోదు చేసి 145 మందిని అరెస్టు చేశామని750 మందిని బైండోవర్ కేసులలో ముందస్తుగా అదుపులోకి తీసుకున్నామనిగుడుంబా, బెల్లం పానకం, అనుమతి లేని కల్లు దుకాణాలపై దాడులు ముమ్మరం చేసి కేసులు నమోదు చేస్తున్నామని తెలుపుతూ సరూర్ నగర్ ఎక్సైజ్ యూనిట్ పరిధిలోని ఆరు(6) స్టేషన్స్ లో మొత్తం దాడులలో 6కోట్ల 81 లక్ష 65 వేల రూపాయల విలువైన ఎక్సైజ్ ఆర్టికల్స్ సీజ్ చేశామని వివరించారు.బెల్ట్ షాపులకు లిక్కర్ ఇవ్వకూడదని లైసెన్స్ దారులకు ఆదేశాలు జారీ చేశామని ఎక్కడ మద్యం లభించినా నా పరిధిలోని (13) బ్రా ఎందాలు()వాటిమీద దాడులు నిర్వహించి కేసులు నమోదు చేస్తామని మీ దృాఎష్టికి వచ్చినా మాకు వెంటనే తెలియపర్చండి అని తెలిపారు.ఏ రకమైన పిర్యాదులైనా ఎక్సైజ్ శాఖ టోల్ ఫ్రీ నెంబర్ 1800 425 2523 కి ఫోన్ చేసినా వెంటనే తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.నకిలీ మద్యాన్ని గుర్తించటానికి ★ ద్వారా మీరు చెక్ చేసుకోవచ్చని



ఈ ద్వారా మన రాష్ట్రంలో మద్యం ఎక్కడ, ఎప్పుడు తయారయ్యింది ఏ డిపో ద్వారా ఏ షాపులో అమ్మబడిందని, దాని ధర కూడా అందులో ఉంటుందని తెలియజేశారు.జిల్లా సరిహద్దుల్లో చెక్ పోస్టులు ఏర్పాటు చేశామని అవి నిరంతరం (24స7) తనిఖీలు నిర్వహించి కేసులు నమోదు చేస్తామని అన్నారు. సాదారణ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరగడానికి ఎన్నికల సంఘం ఇచ్చిన ఆదేశాలను మాశాఖ పూర్తి అప్రమత్తతతో సమర్థవంతంగా పనిచేస్తుంది. మద్యం షాప్స్, బార్స్ అమ్మకాలపై పూర్తిగా నియంత్రణ చర్యలు చే పడుతున్నాం. అవమ్మకాలు ఒక్కసారిగా పెరిగితే అందుకు కారణాలను విచారించి నివేదికలను ఎన్నికల పర్యవేక్షకులకు పంపిస్తున్నాము.ఈ నెల 28వ తేదీ సాయంత్రం 5 గంటల నుంచి 30వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు మద్యం షాప్స్ ( వైన్స్/ బార్స్/ కల్లు) అన్నింటినీ మూసివేస్తున్నం వీటిని ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేసి లైసెన్స్ రద్దు చేస్తామని హెచ్చరించారు. ఆయన వెంట హాయత్ నగర్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ లక్ష్మణ్ గౌడ్ కూడా వున్నారు.

# సామ రంగా రెడ్డిని ఆశీర్వదించండి

### - కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్ రెడ్డి



హయత్ నగర్, మేజర్ న్యూస్: బీజేపీ ఎల్. బి. నగర్ నియోజకవర్గం అభ్యర్థి సామ రంగారెడ్డి, హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా డివిజన్లోని పాత ఊరు గాంధీ బొమ్మ వీధిలో ఏర్పాటు చేసినా కార్నర్ మీటింగ్ కార్యక్రమం లో ఏర్పాటు చేశారు .ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ తెరాస ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ఎంతమందికి రేషన్ కార్డులు ఇచ్చారని, స్థానికులకు ఎవరికైనా డబుల్ బెడ్ రూమ్ లు ఇచ్చారా, అర్హులైన వారందరికీ ఆసరా పెన్షన్లు ఇస్తున్నారా అని వారు ప్రజలకు గుర్తు చేసారు ,గతా 9-10 సంవత్సరాలుగా తెరాస పాలనలో వారికీ వారి కుటుంబ పాలన పై ఉన్న చిత్తశుద్ధి , తెలంగాణ ప్రాంత ప్రజల సమస్యల పైన లేదని వారు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అర్హులైన పేద ప్రజల కోసం ఎన్నో పథకాలు అమలు చేస్తున్నప్పటికీ మన తెలంగాణ ప్రజలకు అవి అందకుండా తెరాస ప్రభుత్వం అడ్డుపడుతుందని వివరించారు. ఎల్. బి. నగర్ నియోజకవర్గం ప్రజలు ఒకసారి బిజెపికి అవకాశం ఇవ్వాలని, సామ రంగా రెడ్డికి ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం బీజేపీ నాయకులు,బస్తీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



కవి రఘువీర్ ప్రతాప్ సుంద్బటరయ్య విజ్ఞాన్ భవన్ లో విమల సాహితీ సమితి జాతీయ సాహిత్య పురస్కారం, విమల సాహితీ అధ్యక్షులు డా జల్ది విద్యాధర్ రావు ఐ ఆర్ ఎస్, ప్రజాకవి, ఎమ్ ఎల్ సి శ్రీ గోరేటి వెంకన్న, కళారత్న బిక్కి క్రిటష్ణ, ప్రొఫెసర్ జీ వి రత్నాకర్, ఆచార్య కొలటకలూరి ఇనాక్, కవి పెదట్టూరి వెంట్బకటదాస్ చేతుల మీదుగా సన్మానం అందుకున్నారు **ముషీరాబాద్ మేజర్ న్యూస్**

### కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామచంద్రన్‌కు మెమొంటోను అందజేసిన లవ్ ఫర్ కౌ ఫౌండేషన్ ప్రతినిధులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః బి.జె.పి.తెలంగాణ రాష్ట్ర పార్టీ ఆధిష్టానం రాష్ట్ర అసెంబ్లీ ఏన్నికల పార్టీ మేనిఫెస్టోలో ప్రత్యేకంగా రాష్ట్రంలో గోహత్యమీద నిషేధంను అమలు చేస్తున్నట్లు ప్రకటించడంపట్ల బి.జె.పి.ఏన్నికల ప్రచారం తరపున నగరానికి విచ్చేసిన కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామచంద్రన్‌ను,లవ్ ఫర్ కౌ ఫౌండేషన్ ప్రతినిధులు పరమేశ్వరి విజ్జు శర్మ,పంకజ్ శ్రీనివాసన్,మాజీ ఏమ్మెల్సీ రాంచందర్‌రావులుకల్సి ఆమెకు గోమాత మెమొంటోను అందజేసి ఘనంగా సత్కరించారు.

# ఆరు గ్యారెంటీలు అన్ని వర్గాలను ఆకట్టుకుంటుంది : కె.యం. ప్రతాప్

జీడిమెట్ల మేజర్ న్యూస్ : సోనియా గాంధీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీలు అన్ని వర్గాలను ఆకట్టుకుంటుందని, ప్రజలంతా కాంగ్రెస్ వైపే ఉన్నారని, బీఆర్ఎస్ ప్రభుత్వం జనాలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడంలో విఫలమైందని, జనాలను మభ్యపెట్టి అవినీతి పాలన చేస్తున్నదని రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు కె.యం. ప్రతాప్ పేర్కొన్నారు. బుధవారం 127 రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధిలోనిగిరి నగర్ లో సయ్యద్ సల్మాన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు కె.యం. ప్రతాప్ ముఖ్య అతిథగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రతాప్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 6 గ్యారంటీలను, గడపగడపకు తిరిగి ప్రచారం చేయాలన్నారు. ఈనెల 30వ తారీఖున జరగబోయే శాసనసభ ఎన్నికలలో చేతి గుర్తుకు ఓటు వేసి, కొలను హనుమంత్ రెడ్డిని అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండి. పాషా, గరిగే రమేష్ ముదిరాజ్, పర్వేజ్ ఖాన్, అఫ్రోజ్ ఖాన్, షహీన్ బేగం,అమీన్ బేగం తదితరులు పాల్గొన్నారు.



# అక్రమంగా తరలిస్తున్న రెండు కోట్ల రూపాయలు



హయత్ నగర్ మేజర్ న్యూస్; హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో పక్క సమాచారంతో పెద్ద అంబర్ పేట మున్సిపల్ పరిధిలో బుధవారం సాయంత్రం ఏడు గంటలకు సమయంలో రెండు కార్లలో రెండు కోట్ల రూపాయలు తరలిస్తురని సమాచారంతో హయత్ నగర్ సిఐ వెంకటేశ్వర్లు . అబ్దుల్లాపూర్మెట్ సిఐ వాళ్ళ పోలీస్ బృాఎందంతో ఎస్ ఓ టిమ్. ఎన్నికల ఆఫీసర్ వెహికల్ చెకింగ్ చేస్తుండగా ఒక కారులో రెండు కోట్ల రూపాయలు నగదు పట్టుకున్నారు సంఘటన స్థలానికి అడిషనల్ సి పి కోటేశ్వరరావు ఇచ్చిన విరాళ ప్రకారం సదాశి వెంచర్ల నుండి రెండు కోట్ల రూపాయలు చౌటుప్పల్ కు తరలిస్తురని చెప్పారు అదే క్రమంలో రెండు కార్లు ఐదుగురు వ్యక్తులను కష్టాలకు తీసుకున్నామని తెలిపారు

# ఆరుగురు నిందితులను అరెస్టు చేసిన సైబర్ క్రైమ్ పోలీసులు



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః ఈజీగా డబ్బులను సంపాదించేందుకు ఆధార్ ఏనాబ్లేడ్ పేపెంట్ సిస్టమ్ ఫింగర్ ప్రింట్ క్లోనింగ్ద్వారా అమాయకుల ఖాతాలనుంచి డబ్బులను తస్కరించే ఓ ఘరానా ముఠాను నగర సైబర్ క్రైమ్ పోలీసులు పట్టుకున్నట్లు సిట్ క్రైమ్స్ జాయింట్ కమీషనర్ డా. గజారావు భూపాల్ తెలిపారు. ఈకేసుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి..... అసధారన్,రఫీ,ఎస్. ఉదయ్కిరణ్,హ్మద్ ఏజాజ్,సిహెచ్. నరేంద్ర,ఎం. యువరాజు,ఆర్. శివకృష్ణ,కె.శ్రీను,ఎం.తరుణ్లు ఓ ముఠాగా ఏర్పడి,ఈజీగా డబ్బులను సంపాదించేందుకు ఓ పథకాన్ని రచించారు. ఈ ముఠా సభ్యులు మర్చంట్ ఐ.డి.లను సృష్టించి, బ్యాంకు ఖాతాలు తెరచి,ఏడిటింగ్ పిక్సార్ట్ ఆప్లికేషన్,ల్యాండ్ రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లను కలెక్షన్ సాఫ్ట్ కాపీల పింగర్ ప్రింట్లను క్లోనింగ్ చేయడం,వడం,టెక్నికల్ మద్ధతుతో ఖాతాలనుంచి డబ్బులను ఏటిఎం.ద్వారా డ్రా చేయడం,ల్యాండ్ రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లను నెల్లూరునుంచి సేకరించడంపై ఏ1 టు ఎ4లు ప్రత్యేక శిక్షణ ఇవ్వడం,మర్చంట్ ఐ.డి. వ్యక్తుల ఆధార్,పాన్ కార్డులను సమకూర్చడం,మర్చంట్ ఐ.డి. హోల్డర్ల ఫినో పేమెంట్ బ్యాంక్,ఇండియన్ బ్యాంకుద్వారా, యూనియన్ బ్యాంకు ఖాతాదారులకు సంబంధించి ఖాతాలనుంచి డబ్బులు మాయమవడంలో తొమ్మిది మంది నిందితులు కీలక పాత్రను పోషించారు. తమ ఖాతాలనుంచి డబ్బులు మాయం అయిన విషయంపై బాధితులు నగర సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించారు. బాధితులు ఇచ్చిన పిర్యాదును స్వీకరించిన పోలీసులు రంగంలోకి దిగి, నిందితుల ఫోన్ నెంబర్మీద నిఘా ఉంచి, చాకచక్యంగా తొమ్మిది మంది నిందితుల్లో ఆరుగురిని అరెస్టు చేయగా, మరో ముగ్గురు పరారీలో ఉన్నట్లు జాయింట్ సి.పి. గజారావు భూపాల్ తెలిపారు. నిందితులనుంచి ఫింగర్ ప్రింట్ క్లోనింగ్కు సంబంధించిన పరికరాలను స్వాధీనం చేసుకున్నట్లు జాయింట్ కమీషనర్ గజారావు భూపాల్ తెలిపారు. ఈ దాడి కేసు డి.సి.పి. దారా కవిత పర్యవేక్షణలో ఏ.సి.పి. ఆర్.జి. శివ మారుతి ఆధ్వర్యంలో , ఇన్స్పెక్టర్ ఎస్.సీతారాములు,ఎస్.ఐ.లు వై. యాదగిరి,పి.సి. మధు,అఫ్సర్,శేఖర్,మల్లేశం,ప్రతాప్లు పాల్గొన్నారు.

# లంగర్హౌజ్ డివిజన్లో ఎన్నికల ప్రచారం నిర్వహించిన కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్మోహియుద్దీన్కు బ్రహ్మరథం



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః కార్వాన్ ఏమ్మెల్యే కౌసర్మోహియుద్దీన్ బుధవారం లంగర్హౌజ్ డివిజన్లోని మందుల బస్తీ,బాపూనగర్,అంబేద్కర్నగర్,తదితర ప్రధాన బస్తీల్లో పార్టీ నేతలు,కార్యకర్తలతోకల్సి నిర్వహించిన పాదయాత్రకు స్థానిక బస్తీవాసులనుంచి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా స్థానికులు ప్రత్యేకంగా ఏమ్మెల్యే కౌసర్మోహియుద్దీన్కు ఘన స్వాగతం పలికి, తమ బస్తీ సమస్యల గురించి వివరించగా, అందుకు ఆయన వెంటనే స్పందించి, బస్తీలో ఏలాంటి సమస్యలు ఉన్న,ఎన్నికల అనంతరం వెంటనే వాటిని పరిష్కరించే బాధ్యత తనదేనని స్థానిక ప్రజలకు తగిన హామీ ఇచ్చారు. రెండు సార్లు ఏమ్మెల్యేగా తాను కార్వాన్ నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల్లో పలు అభివృద్ధి పనులు చేశానని,ప్రభుత్వ పథకాలను అర్హులైన లబ్దిదారులకు అందించడంలో తనవంతు కృషి చేయడం జరిగిందన్నారు. తనను రెండు సార్లు ఏమ్మెల్యేగా గెలిపించారని,మూడోసారికూడ తనను భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు,పార్టీ నేతలు,బస్తీ నాయకులు పాల్గొన్నారు.

# పార్టీలకు అతీతంగా అన్ని పార్టీలలో సామాజిక సేవ చేస్తున్న అభ్యర్థులకే మా మద్దతు : జమాతే ఇస్లామి హింద్




సోమాజిగూడా/మేజర్ న్యూస్: తెలంగాణ ఎన్నికల్లో పార్టీలకు అతీతంగా అభ్యర్థులను ఆధారంగా చేసుకుని అన్ని పార్టీ లలో ఎంపిక చేసుకున్న వారికి జమాతే ఇస్లామి హింద్ మద్దత్తు పలుకుతున్నామని సంస్థ ప్రతినిధి ఎ ఎం షోయబ్ తెలిపారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జమాతే ఇస్లామి హింద్ ప్రతినిధులు మాట్లాడుతూ నియోజకవర్గాల వారీగా పోటీ చేస్తున్న వారిలో సమాజ సేవ చేస్తున్న అభ్యర్థులకు పార్టీలకు అతీతంగా మద్దత్తు తెలువుతున్నామన్నారు.కాంగ్రెస్ పార్టీ కి 69 స్థానాల్లో, బి ఆర్ ఎస్ 41, ఎం ఐ ఎం 7 స్థానాల్లో, బి ఎస్ పి, సి పి ఐ చెరొక స్థానాల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులకు జమాతే ఇస్లామి హింద్ మద్దత్తు తెలువుతున్నట్లు వారు తెలిపారు.ఈ మద్దత్తు తమ సంస్థ లోకల్ యూనిట్ ల సభ్యుల అభిప్రాయాల నిర్ణయం మేరకు తీసుకున్నామని అంతేకాని పార్టీ లతో తమకు ఎటువంటి సంబంధం లేదన్నారు.సిర్పూర్ కాగజ్ నగర్ లో పోటీ చేస్తున్న బి ఎస్ పి నాయకుడు ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ కు, కంటోన్ మెంట్ నుండి వెన్నెల గద్దర్ కు,కొత్తగూడెం నుండి పోటీ చేస్తున్న కూనమనేని సాంబ శివరావు కు తమ మద్దత్తు ఉంటుందన్నారు.

# ప్రజల ఆకాంక్షలు నెరవేర్చేందుకు కాంగ్రెస్ ప్రత్యేక రాష్ట్రం ఇచ్చింది : కొలన్ హన్మంత్ రెడ్డి



కొంపల్లి మేజర్ న్యూస్ : స్వాతంత్ర్యం కోసం సాగిన పోరాటంలోంచి పుట్టిన కాంగ్రెస్, ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే క్రమంలో ప్రత్యేక రాష్ట్రం ఇచ్చిందని, ఈ తెలంగాణని సుస్యశ్యామలం చేయాలంటే అది ఒక కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొలన్ హన్మంత్ రెడ్డి అన్నారు. బుధవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కొంపల్లి ఏఎంఆర్ గార్డెన్స్ లో తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈ నెల 28న రాష్టానికి విచేస్తున్న రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీ రోడ్ షో కార్యక్రమం ఏర్పాట్లు జయప్రదం చేయడం తదితర అంశాలపై నియోజకవర్గ ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొలన్ హన్మంత్ రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో నర్సారెడ్డి భూపతి రెడ్డి, జ్యోష్ణశివా రెడ్డి, బొంగునూరి ప్రభాకర్ రెడ్డి, మైసి శ్రీనివాస్, నవీన్ రెడ్డి, ప్రేమ్, శ్రవణ్ కుమార్, ప్రశాంత్ గౌడ్, ఇతర నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



★ముషీరాబాద్ నియోజకవర్గం బీ ఆర్ ఎస్ నేత ఎం .ఎన్.శ్రీనివాస్ రావు జన్మదినం సందర్భంగా కవాడిగూడ డివిజన్ బండ మైసమ్మ అంగన్ వాడి స్కూల్ లో విద్యార్థులకు పండ్ల పంపిణీ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జంగా శ్రీను , ఏసజ్జిరత్నం , రవి , టింకు , శ్రావణ్ , ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు **ముషీరాబాద్ మేజర్ న్యూస్**